PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 85, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 16 - మే - 2026 , వెల రూ.5/-

## ఏపీ అంటే 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'.. చంద్రబాబు ఆలోచనలు మామూలుగా ఉండవు: రాజ్ నాథ్ సింగ్

### రక్షణ ఉత్పత్తి, ఎగుమతుల్లో భారత్ అపూర్వ వృద్ధి సాధించింది

- పుట్టపర్తిలో వేల కోట్ల విలువైన భారీ రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం, విజన్‌పై రాజ్ నాథ్ సింగ్ ప్రశంసల వర్షం
- ఏపీని దేశానికే రక్షణ హబ్‌గా మార్చే ప్రణాళికలో భాగంగా కీలక అడుగులు
- కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు 8 కంపెనీల సంయుక్త ప్రయత్నం



ఆంధ్రప్రదేశ్‌ను దేశ రక్షణ రంగ పటంలో అగ్రస్థానంలో నిలుపుతూ, రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రక అధ్యాయానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా పుట్టపర్తి వేదికగా శుక్రవారం వేల కోట్ల రూపాయల విలువైన నాలుగు కీలక రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం కేవలం మిగతా 2లో

- ★దేశానికి ఏపీ రక్షణకవచంగా మారుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.
- ★యుద్ధాల్లో వాడే డ్రోన్లను కర్నూలుతో తయారు చేయడం గర్వకారణం అని వ్యాఖ్యానించారు.పుట్టపర్తికి లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు.
- ★హమ్ కా ప్రాజెక్టు పుట్టపర్తికి రావడం గర్వకారణంగా ఉందని అన్నారు.
- ★రాయల్ ఎన్ ఫీల్డ్ మాదిరిగా అదే స్పీడ్ లో ఫైటర్ జెట్ రాష్ట్రానికి వచ్చిందని చెప్పారు.
- ★అన్ని రంగాలలో డ్రోన్స్ వాడకం పెరిగిందని, దేశంలోనే ఆధునిక డ్రోన్ సిస్టమ్ కూడా ఏపీలోనే తయారైందని అన్నారు.
- ★దేశంలోనే తొలిసారిగా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.
- ★అన్ని రంగాలలో డ్రోన్స్ వాడకం పెరిగిందని, దేశంలోనే ఆధునిక డ్రోన్ సిస్టమ్ కూడా ఏపీలోనే తయారైందని అన్నారు.
- ★దేశంలోనే తొలిసారిగా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ స్పీడులో

# ఫైటర్ జెట్ ఏపీకి వచ్చింది

### పుట్టపర్తిలో యుద్ధ విమానాల టెస్టింగ్ సెంటర్‌కు భూమిపూజ

### ఏపీలో బంగారం గనులు.. రాయలసీమ నుంచి గగన గర్జన!

### రక్షణ శక్తిగా ఆంధ్రప్రదేశ్

### రాయలసీమ: రత్నాల సీమగా పునర్వైభవం

### అభివృద్ధిలో బుల్లెట్ స్పీడ్: యువతకు పిలుపు

దేశానికి ఏపీ రక్షణకవచంగా మారుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. యుద్ధాల్లో వాడే డ్రోన్లను కర్నూలుతో తయారు చేయడం గర్వకారణం అని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. హమ్ కా ప్రాజెక్టు పుట్టపర్తికి రావడం గర్వకారణంగా ఉందని అన్నారు. రాయల్ ఎన్ ఫీల్డ్ మాదిరిగా అదే స్పీడ్ లో ఫైటర్ జెట్ రాష్ట్రానికి వచ్చిందని చెప్పారు. మిగతా 2లో




## కాన్వాయే కాదు మహానాడు గురించీ ఆలోచించండి : రోజా



- ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ కాన్వాయ్ లను తగ్గించేశారు.
- దీంతో ఈ న్యూస్ వైరల్ గా మారింది.అయితే దీనిపై వైసీపీ పార్టీ తరపున మాజీ మంత్రి రోజా కౌంటర్ ఇచ్చారు
- కాన్వాయే కాదు, మహానాడు గురించీ ఆలోచించండి అంటూ చురకలు అంటించారు.

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ కాన్వాయ్ లను తగ్గించేశారు. దీంతో ఈ న్యూస్ వైరల్ గా మారింది. మిగతా 2లో

## భోగాపురం ఎయిర్ పోర్టు పనులను తక్షణమే ఆపండి: విష్ణుకుమార్ రాజు



- ఇంధన సంక్షోభం వల్ల సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విష్ణుకుమార్ రాజు
- ఇంధన సంక్షోభం ముగిసే వరకు భోగాపురం పనులు ఆపాలని డిమాండ్
- ప్రజలకు ఇంధనం అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని సూచన

రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంధన సంక్షోభం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన మిగతా 2లో

## 80 ఏళ్ల పోరాట పటిమ.. ఒక్క ఓటమితో ముగియదు!



'విజయానికి అంతా చుట్టాలే.. ఓటమి అనాథ' అన్నట్టుగా, సోషల్ మీడియా తీర్పులు క్షణాల్లో మారుతున్న కాలంలో తమిళనాడు ఎన్నికల ఫలితాలపై కూడా అతిశయోక్తి విశ్లేషణలు వెల్లువెత్తుతున్నాయి

నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ సాధించిన విజయాన్ని ప్రశంసించాల్సిందే.

'విజయానికి అంతా చుట్టాలే.. ఓటమి అనాథ' అన్నట్టుగా, సోషల్ మీడియా తీర్పులు క్షణాల్లో మారుతున్న కాలంలో తమిళనాడు ఎన్నికల ఫలితాలపై కూడా అతిశయోక్తి విశ్లేషణలు వెల్లువెత్తుతున్నాయి. మిగతా 2లో

## సంఘం డైరీ ఒక కిక్కు...

# బోడి మంత్రి పదవి లో ఏముంది...?

### గేదె పాలతో ఆవు నెయ్యి ఎలా వస్తుందో.....?

- కాపులు ఉంది అందుకేనా?
- ముప్పై ఏళ్లపాటు జెండా మోసి గెలిపించిన కాపులపై దాడులు చేయించడానికి.. తప్పుడు కేసులు పెట్టించడానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు మనసెలా వచ్చిందో అర్థం కావడం లేదని మాజీ మంత్రి పేర్ని నాని అంటున్నారు.
- మామిళ్లపల్లి ఘటనను ప్రస్తావిస్తూ శుక్రవారం గుంటూరులో మాట్లాడుతూ పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.



ముప్పై ఏళ్లపాటు జెండా మోసి గెలిపించిన కాపులపై దాడులు చేయించడానికి.. తప్పుడు కేసులు పెట్టించడానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు మనసెలా వచ్చిందో అర్థం కావడం లేదని మాజీ మంత్రి మిగతా 2లో

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఐరన్ మ్యాన్‌గా అభివర్ణన
- నాడు కియా.. నేడు స్టెల్త్ ఫైటర్ జెట్.. అనంతకు చంద్రబాబు రిటర్న్ గిఫ్ట్: మంత్రి లోకేశ్
- పుట్టపర్తిలో ఏఎంసీఏ ఫైటర్ జెట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- ఉమ్మడి అనంతపురం చరిత్రను మార్చే ప్రాజెక్టు అని మంత్రి లోకేశ్ వ్యాఖ్య
- నాడు కియా కార్లు, నేడు ఫైటర్ జెట్లు చంద్రబాబు వల్లేనని వెల్లడి
- వాళ్లది ఫ్యాక్షన్, మనది ఫైటర్ జెట్ అంటూ విపక్షాలపై చురకలు
- ఈ ప్రాజెక్టుతో రాయలసీమ యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు.. వీరంతా 75 ఏళ్ల కుర్రాళ్లు అంటూ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## వాళ్లు ముగ్గురు 75 ఏళ్ల కుర్రాళ్లు...

# వాళ్లది పవర్ ఫుల్ కాంబో

### పుట్టపర్తిలో ఏఎంసీఏ స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్‌కు భూమిపూజ

### మోదీ, రాజ్ నాథ్, చంద్రబాబు 75 ఏళ్ల కుర్రాళ్లు

### వారిలో 25 ఏళ్ల యువకులు ఉన్నారని, వారి స్పీడ్ తట్టుకోలేం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు.. వీరంతా 75 ఏళ్ల కుర్రాళ్లు అంటూ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారి వయసు 75 ఏళ్లయినా, వారిలో 25 ఏళ్ల యువకులు ఉన్నారని, వారి స్పీడ్ చూస్తుంటే తనకు ఆశ్చర్యం వేస్తుందని అన్నారు. ఈ ముగ్గురి వేగాన్ని తట్టుకోవడం ఎవరి వల్లా కాదని లోకేష్ వ్యాఖ్యానించారు. మిగతా 2లో

# యూకే ఆరోగ్య మంత్రి రాజీనామా



- యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌పై మంత్రుల తిరుగుబాటు కొనసాగుతోంది.
- ఆయన్ను గద్దె దించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి.

లండన్: యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌పై మంత్రుల తిరుగుబాటు కొనసాగుతోంది. ఆయన్ను గద్దె దించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే పలువురు ఉప మంత్రులు వైదొలిగారు. మిగతా 2లో


## చంద్రబాబు రూల్స్ పెడతారు.. కానీ ఫాలో అవ్వరు'



- "చంద్రబాబు ఖర్చులు తగ్గించుకొని డబ్బు ఆదా చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నారు.
- చంద్రబాబు మాటలు నిజమేనని ప్రజలు నమ్మారు. చంద్రబాబు ప్రకటన చేసి 24 గంటలు గడవక ముందే చంద్రబాబు, లోకేష్ వేర్వేరు ప్రత్యేక విమానాల్లో పుట్టపర్తి వెళ్ళారు.

"చంద్రబాబు ఖర్చులు తగ్గించుకొని డబ్బు ఆదా చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నారు. చంద్రబాబు మాటలు నిజమేనని ప్రజలు నమ్మారు. చంద్రబాబు ప్రకటన చేసి మిగతా 2లో

## ప్రధాని చెప్పారు.. సోమువీర్రాజు పాటించారు



- ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఏర్పడిన ఇంధన కొరత, పెరిగిన ధరల నేపథ్యంలో ప్రధాని మోడీ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.
- ఇంధనం వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వినియోగించుకోవాలని మోడీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు రాష్ట్రాలు ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. మిగతా 2లో

# తైవాన్‌పై అతి చేస్తే యుద్ధమే



- అంతా ఓకే కానీ తైవాన్ విషయంలో కలుగచేసుకున్నా, అతిగా వ్యవహరించినా దుష్పలితాలు తప్పవని ట్రంప్‌ను చైనా అధినేత జి జిన్‌పింగ్ కటువుగా హెచ్చరించారు.

అంతా ఓకె కానీ తైవాన్ విషయంలో కలుగచేసుకున్నా, అతిగా వ్యవహరించినా దుష్పలితాలు తప్పవని ట్రంప్‌ను చైనా అధినేత జి జిన్‌పింగ్ కటువుగా హెచ్చరించారు. మిగతా 2లో

# తైవాన్‌పై అతి చేస్తే యుద్ధమే

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మూడు రోజుల చైనా పర్యటనలో భాగంగా గురువారం విస్తృత చర్చలు జరిగా యి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా పర్యటన త మక సంతోషకరం అని జిన్‌పింగ్ తెలిపారు. ఆయనకు స్వాగతం అని, ఈ 2026 సంవత్సరం చైనా అమెరికాల సంబంధాలలో చారిత్రక మైలురాయి అవుతుందని పేర్కొన్నారు. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో ఇరువురు నేతల శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ దశలో జిన్‌పింగ్ తైవాన్ విషయాన్ని ట్రంప్‌తో ప్రస్తావించారని చైనా అధికారిక వార్తా సంస్థ తెలిపింది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే అమెరికా చైనా మధ్య ఘర్షణ తప్పదని జిన్‌పింగ్ హెచ్చరించారు.పలు ఇతర విషయాలు ఉన్నప్పటికీ తైవాన్ కీలక విషయం, ఈ అంశంపై ట్రంప్ స్పందన తమకు ముఖ్యమని చైనా నేత పేర్కొన్నారు.

## ఈజిప్టు తీరంలో విషాదం.. కొట్టుకొచ్చిన 12 మంది మృతదేహాలు

మృతదేహాలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.స్థానిక సమాచారం ప్రకారం.. సముద్రపు అలల తాకిడికి మృతదేహాలతో పాటు ఒక చెక్క పడవకు సంబంధించిన శిథిలాలు కూడా ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. వీటిని గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. ప్రమాదానికి గురైన పడవ ద్వారా వీరు ప్రయాణిస్తూ ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.సమాచారం అందిన వెంటనే మాట్రౌహ్ అంబులెన్స్ అథారిటీ రంగంలోకి దిగింది. మార్సా మాట్రౌహ్ నగరం నుండి పశ్చిమాన సుమారు 140 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి అత్యవసర వాహనాలను పంపారు. స్వాధీనం చేసుకున్న మృతదేహాలను పోస్ట్‌మార్టం, తదుపరి ప్రక్రియ కోసం మాట్రౌహ్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.అయితే మృతదేహాలన్నీ బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయి. దీనివల్ల బాధితుల వయస్సును, వారి వివరాలను గుర్తించడం అధికారులకు సవాలుగా మారింది.

# యూకే ఆరోగ్య మంత్రి రాజీనామా

తాజాగా, ఆయన కేబినెట్‌లోని ఆరోగ్య మంత్రి వెస్ స్ట్రీటింగ్ రాజీనామా చేశారు. స్టార్మర్‌పై తిరుగుబాటు ప్రకటించిన మొదటి సీనియర్ మంత్రి స్ట్రీటింగ్ కావడం గమనార్హం. 'ప్రపంచ వేదికపై మీరు ధైర్యాన్ని, రాజనీతిజ్ఞతను ప్రదర్శించారు. ముఖ్యంగా ఇరాన్ యుద్ధంలో బ్రిటన్ పాల్గొనకుండా చేయడంలో మీ పాత్ర కీలకం. కానీ, మనకు ఒక స్పష్టమైన దూరదృష్టి, సరైన దిశానిర్దేశం లేకుండాపోయింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీరు లేబర్ పార్టీని నడిపించలేరనే విషయం అందరికీ స్పష్టమైపోయింది. అందుకే వైదొలుగుతున్నాను'అని రాజీనామా లేఖలో స్ట్రీటింగ్ పేర్కొన్నారు. ప్రధాని పీఠంపై ఎప్పటినుంచో కన్నేసిన వెస్ స్ట్రీటింగ్.. స్టార్మర్ నాయకత్వానికి సవాల్ చేసే అవకాశముందని చెబుతున్నారు. అదేవిధంగా, మాజీ ఉపప్రధాని ఏంజెలా రేనర్ కూడా ప్రధాని రేసులో ఉంటానని ప్రకటించారు. పన్ను ఎగవేత ఆరోపణలపై రాజీనామా చేసిన ఏంజెలా అభియోగాల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు గురువారం పేర్కొన్నారు.

## కాన్వాయే కాదు మహానాడు గురించి ఆలోచించండి : రోజా

అయితే దీనిపై వైసీపీ పార్టీ తరఫున మాజీ మంత్రి రోజా కౌంటర్ ఇచ్చారు. కాన్వాయ్ కాదు, మహానాడు గురించి ఆలోచించండి అంటూ చురకలు అంటించారు. జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పై విమర్శలు చేయడానికి నిర్వహిస్తున్న మహానాడు గురించి కూడా చంద్రబాబు ఆలోచించాల్సిన అవసరం ఉందని సోషల్ మీడియా వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.ప్రధానమంత్రి మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో రెండు వాహనాలకు తమ కాన్వాయ్‌ను కుదించుకున్నామని చంద్రబాబు, లోకేష్ సోషల్ మీడియా, టీవీల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని సెటైర్లు పేల్చారు. అదే సమయంలో జగన్ పై విమర్శలు చేయడానికి నిర్వహిస్తున్న మహానాడుకు అయ్యే భారీ ఖర్చుల గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని కౌంటర్ ఇచ్చారు. మహానాడుకు వచ్చే వేలాది వాహనాలకు ఖర్చయ్యే ఇంధనాన్ని, అక్కడ వినియోగించే జనరేటర్లకు అయ్యే డీజిల్ ఖర్చులు, ఏర్పాట్లు ఇవన్నీ కలిపి ఎంత ప్రజాధనం, ఎంత ఇంధనం వృథా అవుతుంది ? లెక్కిస్తే ఆశ్చర్యమే అంటూ ఆగ్రహించారు. సాధారణ ప్రజలకు పొదుపు సందేశాలు ఇచ్చే నాయకులు, ఇలాంటి భారీ రాజకీయ ఆర్భాటాల ఖర్చులను కూడా తగ్గించాలని కోరారు.

# భోగాపురం ఎయిర్ పోర్టు పనులను తక్షణమే ఆపండి: విష్ణుకుమార్ రాజు

తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కొన్ని కీలక సూచనలు చేశారు.ప్రస్తుత ఇంధన సంక్షోభం పరిష్కారమయ్యే వరకు భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని విష్ణుకుమార్ రాజు డిమాండ్ చేశారు. విమానాశ్రయం కంటే ప్రజల దైనందిన అవసరాలకు ఇంధనం అందుబాటులో ఉండటమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత కావాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే విశాఖపట్నం ఎయిర్‌పోర్టును యథాతథంగా కొనసాగించాలని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.డీజిల్ డిమాండ్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఇంధన వినియోగాన్ని ఆదా చేసేందుకు డీజిల్ బస్సుల స్థానంలో పెద్ద ఎత్తున ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా రవాణాను బలోపేతం చేయడం ద్వారానే ఇంధన సంక్షోభాన్ని అధిగమించవచ్చని విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం నుంచి కీలక నగరాలైన విజయవాడ, తిరుపతి, హైదరాబాద్, చెన్నైలకు కొత్తగా వందేభారత్ రైళ్లను వెంటనే ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రైలు సర్వీసులను పెంచడం వల్ల వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గి, ఇంధన భారం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.

## చంద్రబాబు రూల్స్ పెడతారు.. కానీ ఫాలో అవ్వరు'

24 గంటలు గడవక ముందే చంద్రబాబు, లోకేష్ వేర్వేరు ప్రత్యేక విమానాల్లో పుట్టపర్తి వెళ్లారు. సీఎం చంద్రబాబు ప్రత్యేక విమానాల్లో తిరగడానికి రెండేళ్లలో రూ.120 కోట్లు ఖర్చు చేశారు. లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల్లో తిరుగుతున్నారు. చంద్రబాబు రూల్స్ పెడతారు.. కానీ ఫాలో అవరు" అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ దుయ్యబట్టారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు తీరుపై ధ్వజమెత్తారు. "చంద్రబాబు ప్రతి ఒక్కరూ ముగ్గురు నలుగురు పిల్లలను కనాలని చెప్పారు. ఆ సూత్రం లోకేష్‌కు ఎందుకు వర్తింపు చేయలేదు. పబ్లిసిటీ మీద ప్రభుత్వాన్ని చంద్రబాబు నడుపుతున్నారు. చంద్రబాబు రూల్స్ పెట్టి.. అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారు. ఢిల్లీలో చంద్రబాబు ఇంటి మరమ్మత్తుల కోసం రూ.6.50 కోట్లు కేటాయించారు. రెండేళ్లలో 3 లక్షల 70 వేల కోట్లు అప్పు ఈ రెండేళ్లలో చంద్రబాబు సాధించారు.టీడీపీ వైఎస్సార్‌సీపీ బోథ్ ఆర్ నాట్ సేమ్ లోకేష్. వైఎస్సార్‌సీపీ వైఎస్ ఆశయాల నుంచి పుట్టింది. టీడీపీ వైస్రాయ్ హోటల్ నుంచి పుట్టింది. టీడీపీది బీరు బారు పార్టీ.. వైఎస్సార్‌సీపీది విద్యా వైద్య విధానం పార్టీ. వైఎస్ జగన్‌ను చూస్తే నరనరాన భయం చంద్రబాబు లోకేష్‌లో కనిపిస్తుంది. చంద్రబాబు ఉత్తరాంధ్ర మొత్తానికి గుండు కొట్టిస్తున్నారు. ఎక్కడ ఏ కొండ కనిపించిన గుండు కొడుతున్నారు. కూటమి భూ అక్రమాలు మీద వైఎస్సార్ సీపీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది. అవసమైతే వైఎస్ జగన్ ఈ పోరాటంలో పాల్గొంటారు. గతంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచితే ఆ భారం ప్రజలు మీద పడకుండా వైఎస్సార్ నిర్ణయం తీసుకున్నారు" అని గుడివాడ అమర్నాథ్ గుర్తు చేశారు.

# ప్రధాని చెప్పారు.. సోమువీర్రాజు పాటించారు

ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఏర్పడిన ఇంధన కొరత, పెరిగిన ధరల నేపథ్యంలో ప్రధాని మోడీ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఇంధనం వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వినియోగించుకోవాలని మోడీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు రాష్ట్రాలు ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి.సీఎంలు, మంత్రులు తమ కాన్వాయ్ లను తగ్గించుకుంటున్నారు. మరోవైపు బీజేపీ నాయకులు, అభినులు సైతం మోడీ పిలుపుతో ఇతరులకు ఆదర్శంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని పిలుపుతో ఇంధనం వృథా అవ్వకూడదని ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేశారు. అనంతరం కారు వద్ద నిలబడి వీడియో చేశారు. ప్రధాని విజ్ఞప్తికి అనుగునంగా పెట్రోల్, డీజిల్ కాకుండా ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేశానని అన్నారు. ఇది పూర్తిగా విదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన కార్ అని చెప్పారు. ప్రధాని ఆలోచనతో ఇప్పటికే తాను మూడు చోట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇదే విధంగా ప్రజలు కూడా ప్రధాని చెప్పినట్టుగా ఇంధన పొదుపుచేసి పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు.

## మోడీ సూచనలు దేశ ఆర్థిక భద్రతకు సంబంధించినవి

ప్రభుత్వాలే కాకుండా, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.దేశభక్తి అంటే కేవలం ప్రాణత్యాగం కాదని, జీవించి దేశానికి సేవ చేయడం కూడా గొప్ప దేశభక్తి అని పేర్కొన్నారు. ప్రధాని మోడీ సూచనలు రాజకీయ అంశాలు కావని, అవి దేశ ఆర్థిక భద్రత సామాజిక బాధ్యతలకు సంబంధించినవని స్పష్టం చేశారు. లోకల్ ఫర్ వోకల్ భావనతో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశీయ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం మోడీ సూచించిన సప్త సూత్రాలు అంశంపై పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, స్వదేశీ వినియోగం, ఇంధన పొదుపు, దేశీయ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలు భారత ఆర్థిక భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తాయన్నారు.అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం దృష్ట్యా ఖర్చుల్లో మితవ్యయం పాటించాలని, ప్రధాని స్వయంగా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకుని ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మన్మోహన్ సింగ్ , ఇందిరా గాంధీ కూడా ఆర్థిక ఇబ్బందుల సమయంలో కఠినమైన పొదుపు చర్యలు చేపట్టారని గుర్తు చేస్తూ, తాజాగా మోడీ చేస్తున్న సూచనలను విమర్శించడం సరికాదని హితవు పలికారు.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ స్పీడులో ఫైటర్ జెట్ ఏపీకి వచ్చింది

అన్ని రంగాలలో డ్రోన్స్ వాడకం పెరిగిందని, దేశంలోనే ఆధునిక డ్రోన్ సిస్టమ్ కూడా ఏపీలోనే తయారైందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.యుద్ధాల్లో వాడే డ్రోన్లను కూడా ఏపీలో తయారు చేయడం రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. పుట్టుపర్తికి భవిష్యత్తులో లక్షల కోట్ల పెట్టుబడలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఒకప్పుడు రాయలసీమ అంటే రతనాల సీమ అని అన్నారు. కానీ ఒకదశలో సీమలోని అనంతపూర్ జిల్లా కరువుతో విలవిల్లాడిందని చెప్పారు. పశువులకు మేత కూడా దొరకనంతగా అనంతపూర్ ను కరువు కబలించిందని చెప్పారు. అలాంటి అనంతపూర్ ను పూర్తిగా మార్చిన ఘనత ఆనాడు ఎన్టీఆర్ ది ఈరోజు ఎన్డీఏలోని తెలుగుదేశం పార్టీదేనని చెప్పారు. తెలుగు గంగా, హంద్రీనీవా ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ పుట్టపర్తిలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా యుద్ధవిమానాల టెస్టింగ్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు.అమెరికా ఎఫ్ 35, రష్యా ఎస్ యూ 57 విమానాలకు పోటీగా ఇక్కడ యుద్ధవిమానాలు తయారు చేయనున్నారు. అంతేకాకుండా మెరుగైన టెక్నాలజీతో ఏఐ ఆధారితంగా పనిచేసే ఫైటర్ జెట్స్ ఇక్కడ తయారు చేయబోతునట్టు తెలుస్తోంది. రూ.15,800 కోట్లతో ఈ ఏఎంసీఏ ప్రాజెక్టును చేపడుతున్నారు. 550 ఎకరాల్లో చేపడుతున్న ఎరో కాంప్లెక్స్ తో 1700 మందికి ఉద్యోగాలు రానున్నాయి.వందలాది మంది ఇంజనీర్లు, టక్నీషియన్లు ఇక్కడ పనిచేయనున్నారు. ఎరోనాటికల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ, రక్షణశాఖ ఆధ్వర్యంలో దీని నిర్మాణం చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టును కేంద్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఢిఫెన్స్ , డ్రోన్స్ రంగాలకు సంబంధించి మరో 12 ప్రాజెక్టులకు సైతం శంకుస్థాపన చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పుట్టపర్తి ఎయిర్ స్ట్రిప్ రన్ వేను సైతం 10 వేల అడుగులకు విస్తరించబోతున్నట్టు తెలుస్తోంది. అదే విధంగా అధునాతన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్స్, వాతావరణ సూచన కేంద్రాలు, భద్రతా సదుపుయాలు లాంటి ఆధునిక సదుపాయాలు కల్పించబోతున్నట్టు సమాచారం.

పుట్టపర్తి వేదికగా ఆంధ్రప్రదేశ్ రక్షణ రంగ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ూజూ) ఆధ్వర్యంలోని ప్రతిష్టాత్మక 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (ూవీజూ) ఇంటిగ్రేషన్ ఫైట్ టెస్టింగ్ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఏపీని దేశానికే రక్షణ శక్తిగా అభివర్ణించడమే కాకుండా, రానున్న రోజుల్లో 'బంగారం' ఉత్పత్తిలోనూ రాష్ట్రం కీలక పాత్ర పోషించబోతోందని సంచలన ప్రకటన చేశారు.ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగానే కాకుండా సహజ వనరుల వినియోగంలోనూ దూసుకుపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గతంలో బంగారం అంటే కేజీఎఫ్ (ఖ+ఖీ) గుర్తుకు వచ్చేదని, కానీ ఇకపై జేజీఎఫ్ (జీ+ఖీ - జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్) గుర్తుకు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలోని జొన్నగిరిలో ఈ ఏడాది 600 కేజీల బంగారం ఉత్పత్తి కానుందని, రెండో ఏడాది నాటికి అది 1500 కిలోలకు చేరుతుందని వివరించారు. భవిష్యత్తులో దేశంలోనే బంగారం ఉత్పత్తికి ఏపీ ప్రధాన చిరునామాగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు.దేశం గర్వించే వ్యూహాత్మక రక్షణ కేంద్రంగా పుట్టపర్తి రూపుదిద్దుకోబోతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేసే ూవీజూ ప్రాజెక్టుతో 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో రానున్న ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కేవలం 36 రోజుల్లోనే అన్ని అనుమతులు ఇచ్చి 'జెట్ స్పీడ్'తో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని ఆయన గుర్తు చేశారు.ఏపీ భౌగోళికంగా దేశ రక్షణకు అండగా నిలుస్తోందని చంద్రబాబు వివరించారు. శ్రీహరికోట 'అంతరిక్ష శక్తి'గా, నాగాయలంక 'క్షిపణి శక్తి'గా, పుట్టపర్తి 'రక్షణ శక్తిగా, విశాఖపట్నం 'నౌకాదళ శక్తి'గా దేశానికి రక్షణ కవచంలా మారుతాయని పేర్కొన్నారు. ఇటీవల యుద్ధాల్లో కీలకమైన డ్రోన్ టెక్నాలజీపై దృష్టి సారించామని, ఓర్వకల్లులో 'డ్రోన్ సిటీ'ని ఏర్పాటు చేసి దేశానికే డ్రోన్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. 'ఆపరేషన్ సింధూర్'లో వాడిన డ్రోన్లు ఏపీలోనే తయారై, టెస్టింగ్ జరుపుకోవడం మన గర్వకారణమని ఆయన అన్నారు.కరువు సీమగా మారిన రాయలసీమను మళ్లీ 'రత్నాల సీమ'గా మారుస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. లక్ష కోట్ల రూపాయలతో సీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తున్నామని, కడప స్టీల్ ప్లాంటును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. కియా పరిశ్రమ ఇప్పటికే 18 లక్షల కార్లను తయారు చేసి 80 దేశాలకు ఎగుమతి చేస్తోందని, అదే స్ఫూర్తితో కొప్పర్తిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా, తిరుపతిని రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్, స్పేస్ సిటీలతో అభివృద్ధి చేస్తామని వివరించారు.గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని తుడిచిపెట్టి, కేవలం 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చంద్రబాబు తెలిపారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని, చిప్ నుంచి షిప్ వరకు ఏపీలోనే తయారవ్వాలన్నది తన ఆకాంక్ష అని అన్నారు. అభివృద్ధిని బుల్లెట్ స్పీడ్‌తో తీసుకెళు తున్నామని, యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పొదుపు ఉద్యమానికి ఏపీ సారధ్యం వహించాలని సీఎం కోరారు. ఇంధనం, బంగారం కొనుగోలు వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని సూచించారు. తానే స్వయంగా తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నానని, 'వర్క్ ఫ్రమ్ హోమ్' వంటి ఏడు అంశాలను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ..

దా చంద్రబాబు వంటి విజన్ ఉన్న నాయకుడిని తన రాజకీయ జీవితంలో చూడలేదని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఏపీ అంటే 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్' అని, దేశానికే ఇది రోల్ మోడల్ అని కొనియాడారు. బెంగుళూరుకు సమీపంలో ఉన్న పుట్టపర్తి ప్రాంతాన్ని 'మిలటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్'గా మార్చాలని ఆయన సీఎంను కోరారు. ూవీజూ ద్వారా తయారయ్యే మొదటి యుద్ధ విమానం పుట్టపర్తి నేల నుంచే టేకాఫ్ అవుతుందని స్పష్టం చేశారు.

# వాళ్లు ముగ్గురు 75 ఏళ్ల కుర్రాళ్లు... వాళ్లది పవర్ ఫుల్ కాంబో

వీరిది పవర్ ఫుల్ కాంబినేషన్ అని కొనియాడారు.పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టు భూమిపూజ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి అనంతపురం జిల్లా చరిత్ర మారబోతోందని లోకేష్ అన్నారు. రక్షణ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయని, యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, పాకిస్థాన్‌కు గట్టి జవాబిచ్చిన 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేస్తూ, దాని వెనుక ఉన్న అసలైన శక్తి, ఐరన్ మ్యాన్ కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అని లోకేష్ ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

ఉమ్మడి అనంతపురం జిల్లా చరిత్రను మార్చే బృహత్తర ఘట్టానికి పుట్టపర్తిలో అంకురార్పణ జరిగిందని, ఏఎంసీఏ (అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) ప్రాజెక్టుతో ఈ ప్రాంతం భారతదేశ రక్షణ రంగంలో కొత్త శక్తి కేంద్రంగా మారబోతోందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పుట్టపర్తిలో ఏఎంసీఏ స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టు భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు ద్వారా రానున్న పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.గత ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా 14కి 14 స్థానాల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించిందని, దానికి రిటర్న్ గిఫ్ట్‌గా ఈ ప్రాజెక్టును అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. "నాడు కరవు నేలపై కియా కార్లు పరిగెత్తించిన విజనరీ చంద్రబాబు. నేడు అదే పుణ్యభూమిపై ఫైటర్ జెట్లు ఎగిరేలా చేస్తున్నది కూడా ఆయనే. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ఆశీస్సులతో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తోంది" అని ఆయన అన్నారు.

నమో జోడితోనే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడుల 'నమో జోడి' వల్లే రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. "రూ.1.35 లక్షల కోట్ల గూగుల్ డేటా సెంటర్, రూ.1.35 లక్షల కోట్ల ఆర్సెలార్ మిట్టల్ పెట్టుబడులతో పాటు ఇప్పుడు పుట్టపర్తిలో లక్ష కోట్ల ఏఎంసీఏ ప్రాజెక్టు వచ్చింది. పోలవరం, అమరావతికి నిధులు, విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, కర్నూలుకు హైకోర్టు బెంచ్ వంటివన్నీ ఈ పవర్‌ఫుల్ కాంబినేషన్‌తోనే సాధ్యమయ్యాయి" అని వివరించారు. ఏపీలో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని ఆయన అభివర్ణించారు.

యువతకు ఉపాధి.. అభివృద్ధిలో నెం.1

డీఆర్‌డీఓ, ఏడీఏ, హాల్ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టుతో 5వ తరం స్టెల్త్ ఫైటర్ జెట్లను ఇక్కడ తయారు చేస్తారని లోకేశ్ తెలిపారు. భారత్ ఫోర్జ్, భారత్ డైనమిక్స్ వంటి అనేక దిగ్గజ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టనున్నాయని, తద్వారా ఈ ప్రాంత యువతకు వేల సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. "ఒక్క కియా పరిశ్రమతోనే అనంతపురం ఎంతో అభివృద్ధి చెందింది. ఇప్పుడు ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో నంబర్ వన్ కావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం సీఎం చంద్రబాబు, పరిశ్రమల మంత్రి టీజీ భరత్ ప్రత్యేకంగా కృషి చేశారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై తనదైన శైలిలో చురకలంటించిన లోకేశ్, "వాళ్లది ఫ్యాక్షన్ బ్యాక్‌గ్రౌండ్, మనది ఫైటర్ జెట్ బ్యాక్‌గ్రౌండ్. వాళ్లది కిడ్నాప్ బ్యాక్‌గ్రౌండ్, మనది కియా బ్యాక్‌గ్రౌండ్. రెండిటికీ చాలా తేడా ఉంది. అర్థమైందా రాజా?" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రానికి ఈ ప్రాజెక్టును కేటాయించినందుకు ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భారం ఉండేదని, కానీ నేడు అంతర్జాతీయ ప్రమాణాలతో టిమ్స్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో AIIMS స్థాయి వైద్యం అందించాలనేది కేసీఆర్ విజన్ అని ఆయన స్పష్టం చేశారు. మొత్తం 22 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో 'టిమ్స్' నిర్మాణం జరిగిందని, దాదాపు రూ.1,200 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దినట్లుగా వెల్లడించారు. 300 ఐసీయూ బెడ్లతో సహా వేలాది మందికి చికిత్స అందించే సదుపాయం ఉందని అన్నారు. 16 ఆపరేషన్ థియేటర్లు, ఎంఆర్ఐ ,సీటీ స్కాన్ వంటి డయాగ్నస్టిక్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## ఏపీ అంటే 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'.. చంద్రబాబు ఆలోచనలు మామూలుగా ఉండవు: రాజ్ నాథ్ సింగ్

ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా, యావత్ భారత రక్షణ రంగ స్వావలంబన ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

చంద్రబాబు విజన్‌పై ప్రశంసల జల్లు

ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, పాలనా సామర్థ్యంపై ప్రశంసల వర్షం కురిపించారు. "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందరో నాయకులను చూశాను. కానీ, టెక్నాలజీ పట్ల చంద్రబాబుకు ఉన్న పట్టు, అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత, భవిష్యత్తును అంచనా వేయగల ఆయన దూరదృష్టి చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆయన ఆలోచనలు ఎప్పుడూ చిన్నవిగా ఉండవు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి కేవలం భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ వేదికలపైనా ప్రశంసలు దక్కాయి" అని కొనియాడారు. గూగుల్ వంటి బహుళజాతి సంస్థ తన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీని ఎంచుకోవడమే చంద్రబాబు సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. "చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు, 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'గా ఎదుగుతుందన్న పూర్తి విశ్వాసం నాకుంది" అని రాజ్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు.పుట్టపర్తిలో ప్రారంభమైన ప్రాజెక్టుల వివరాలను రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు భారత సైన్యం, వాయుసేన, నౌకాదళం.. ఇలా త్రివిధ దళాల సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని వివరించారు.

1.అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (AMCA) కేంద్రం: ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ADA) ఆధ్వర్యంలో, రూ.15,000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఐదో తరం యుద్ధ విమానం 'అమ్కా' ప్రాజెక్టులో భాగంగా రూ.2,000 కోట్లతో కోర్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రాన్ని పుట్టపర్తిలో ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి అత్యాధునిక సదుపాయం ప్రపంచంలోనే అతి కొద్ది ప్రదేశాల్లో ఉందని, ఇకపై ఆ జాబితాలో పుట్టపర్తి పేరు చేరనుందని అన్నారు.

2.భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (BDL) యూనిట్: రూ.480 కోట్లతో బీడీఎల్ ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రంలో అత్యాధునిక అండర్‌వాటర్ సిస్టమ్స్, అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, నెక్స్ట్ జనరేషన్ టార్పెడోలు తయారు చేస్తారు. ఇది మన నౌకాదళ సామర్థ్యాన్ని, బ్లూ ఎకానమీని బలోపేతం చేస్తుంది.

3.భారత్ ఫోర్జ్ (ఆగ్నేయ) యూనిట్: భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన ఆగ్నేయ ఎనర్జిటిక్స్, రూ.1,500 కోట్ల పెట్టుబడితో అధునాతన ఆయుధాల తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతోంది.

4. హెచ్ ఎఫ్ సీఎల్ (HFCL) ఫ్యూజ్ ప్లాంట్: రూ.1,294 కోట్ల పెట్టుబడితో హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (HFCL) ఆర్టిలరీ షెల్స్, బాంబులకు అవసరమైన ఎలక్ట్రికల్ ఫ్యూజ్‌ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.

# సంఘం డైరీ ఒక కిక్కు... బోడి మంత్రి పదవి లో ఏముంది...?

పేర్ని నాని అంటున్నారు. మామిళ్లపల్లి ఘటనను ప్రస్తావిస్తూ శుక్రవారం గుంటూరులో మాట్లాడుతూ పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. మామిళ్ళపల్లిలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. మనుషుల్ని పంపి ధూళిపాళ్ల నరేంద్ర మామిళ్ళపల్లి పంపి మొక్కజొన్న రైతులపై దాడులు చేయించారు. ఆడా మగా తేడా లేకుండా ఆ రైతులపై ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ చట్టం పేరిట తప్పుడు కేసులు పెట్టించారు. ఇది చూసి.. కూటమి ప్రభుత్వంలో కొందరు పోలీసులు కూడా 'అరే మనం ఇంత దిగజారి పనిచేస్తున్నామా?' బాధపడుతున్నారు.

టీటీడీకి నకిలీ నెయ్యా?

ధూళిపాళ్ల నరేంద్ర గుంటూరు, కృష్ణాజిల్లాలో గేదే పాలు సేకరించి తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి అమ్ముకుంటున్నారు. గేదె పాలతో ఆవు నెయ్యి ఎలా వస్తుందో అర్థం కావట్లేదు?. సంగం డెయిరీ.. వైష్ణవి డెయిరీ ఈ రెండూ ఒకటి కాదా?. వైష్ణవి డెయిరీ తప్పు చేసిందని సాక్షాత్తు సీబీఐనే చెప్పింది కదా అని పేర్ని నాని అన్నారు. ధూళిపాళ్ల నరేంద్రకు సంగం డెయిరీ అంటే ఎంత ప్రాణమంటే.. ఆ డెయిరీ చైర్మన్ పదవికి రాజీనామా చేయించడం చంద్రబాబు వల్ల కూడా కాలేదు. 'నీకు మంత్రి పదవి కావాలా? సంగం డెయిరీ కావాలా?' అని చంద్రబాబు అడిగితే.. మరో మాటే లేకుండా పాల డెయిరీనే ధూళిపాళ్ల ఎన్నుకున్నారు. తన అనుచరులతో క్వింటా మొక్కజొన్న రూ.1600 కొని.. సంగం డెయిరీలో రూ.2100 కొంటున్నట్లు ఆయన రాయించుకుంటున్నారు. ముప్ఫై ఏళ్లు నీకు జండా మోసిన కాపులపై దాడి చేయిస్తావా? అంటూ ధూళిపాళ్లపై పేర్ని నాని ఫైరయ్యారు. అదే సమయంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీరుపైనా మండిపడ్డారు. "పవన్ కళ్యాణ్‌ను చూసి కాపులంతా కూటమికి ఓటేశారు. ఇప్పుడేమో కాపులపై అక్రమ కేసులు బనాయిస్తూ దాడులకు పాల్పడుతున్నారు. కాపులను ఇంత చావబాదుతున్నా పవన్ కళ్యాణ్ మాత్రం స్పందించరు. పైగా కూటమి ప్రభుత్వంలో ఉన్న రెండున్నరేళ్లు సీఎం అవుతారని కాపులు ఆశిస్తే.. ఆయనేమో మరొక 15 సంవత్సరాలు చంద్రబాబును మోయాలి అని కాపులకు పిలుపు ఇస్తున్నాడు అని పేర్ని నాని ఎద్దేవా చేశారు. కాపుల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమన్న పేర్ని నాని.. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాపు రైతులపై పెట్టిన అక్రమ ఎస్సీ ఎస్టీ కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డితో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరగనున్న సర్ ప్రక్రియపై సుదర్శన్ రెడ్డితో వారు చర్చించారు.అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. 14 రాష్ట్రాల్లో సర్ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు.

# 80 ఏళ్ల పోరాట పటిమ.. ఒక్క ఓటమితో ముగియదు!

'నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ సాధించిన విజయాన్ని ప్రశంసించాల్సిందే. ద్రావిడ పార్టీల ఆధిపత్యంలో ఇది గమనించ దగ్గ మార్పు. అయితే అదే సమయంలో ఓడిన పార్టీల భవిష్యత్తుపై అతిగా విమర్శలు, తుది తీర్పులు ఇవ్వడం మాత్రం ఆశ్చర్యకరం.ఒక్క ఓటమితో డీఎంకే కథ ముగిసిపోదు. 'నేను విశ్రాంతికే విశ్రాంతినిస్తాను.. రాజకీయాల నుంచి ఎప్పటికీ విరమించుకోననే ఆశిస్తున్నాను' అంటూ చెప్పిన మాటలను కరుణానిధి తన చివరి శ్వాస వరకూ అమలు చేసి చూపించారు. కరుణానిధికే కాదు ఆయన పార్టీ డీఎంకేకు అది వర్తిస్తుంది.

80 ఏళ్లుగా రాజకీయాలను శాసిస్తూ..

ద్రావిడ మున్నేట్ర కళగం (డీఎంకే)... గెలుపోటములతో సంబంధం లేకుండా సుమారు 80 ఏళ్లుగా తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్న పార్టీ. స్వాతంత్ర్యం వచ్చిన ఇరవై ఏళ్లకే కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారం దక్కించుకున్న తొలి ప్రాంతీయ పార్టీ. దేశంలో ప్రాంతీయ పార్టీలకు ఊతమిచ్చిన పార్టీ.. తమిళనాడును అన్ని రంగాల్లో ముందువరుసలో నిలిపిన పార్టీ. బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా పెరియార్ రామస్వామి నాయకర్ భావజాలాన్ని అనుగుణంగా ముందుకు సాగుతున్న పార్టీ... హిందీని బలవంతంగా రుద్దాలనుకున్నప్పుడు దానిని వ్యతిరేకించి నిలిచిన పార్టీ డీఎంకే. ఒక్క మాటలో చెప్పాలంటే అధికారంలో ఉన్నా లేకున్నా తమిళనాడును, డీఎంకేను వేర్వేరుగా చూడలేం. కానీ నిన్నటి ఫలితాల తర్వాత డీఎంకే పనైపోయిందని సనాతనం మీద ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో హిందువులంతా డీఎంకే వ్యతిరేకులయ్యారని, స్టాలిన్ దుర్మార్గుడని, డీఎంకే అవినీతిని ప్రజలు తట్టుకోలేకపోయారని రకరకాల వ్యాఖ్యానాలు, పోస్టులు వెల్లువెత్తాయి. అన్నింటిలో ఇంచుమించు ఒకే రకమైన విశ్లేషణ ఉంది. నిజం చెప్పాలంటే 99 శాతం పోస్టులు ఒకరి నుంచి మరొకరికి ఫార్వర్డ్ అయినవి.. ఇందులో విశ్లేషణ కన్నా విషం చిమ్మడమే ఎక్కువ.

జస్టిస్ పార్టీ నుంచి ఆవిర్భవించి..

పెరియార్‌తో విభేదించి 1949లో అన్నాదొరై డీఎంకేను స్థాపించారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే తమదైన అస్తిత్వం, ఆత్మగౌరవానికి తమిళులు పోరాడారు. అలా పుట్టుకొచ్చిన జస్టిస్ పార్టీ.. ద్రావిడ కళగం నుంచి డీఎంకే ఆవిర్భవించింది. తొలి నుంచి సినిమాల ప్రభావం తమిళ రాజకీయాలపై ఉంది. తొలుత ప్రతిపక్షంలో ఉన్న డీఎంకే 1967 ఎన్నికల్లో సొంతంగా అధికారంలోకి వచ్చింది. అన్నాదొరై ముఖ్యమంత్రి అయ్యారు. 1969లో అన్నాదొరై మరణంతో పార్టీ పగ్గాలు కరుణానిధి చేపట్టారు. కరుణానిధి తర్వాత డీఎంకే నుంచి స్టాలిన్ ముఖ్యమంత్రి అయ్యారు. అన్నాదొరై, కరుణానిధి, స్టాలిన్ ముగ్గురూ పోరాటాల నుంచే ఎదిగిన నాయకులు. అన్నాదొరై పెరియార్ శిష్యుడు అయినప్పటికీ విభేదాల కారణంగా డీకే నుండి వేరుపడి డీఎంకేను స్థాపించారు. ఆయన తమిళనాడు పేరును తీసుకురావడం, ఆత్మగౌరవ వివాహాలను ప్రోత్సహించడం వంటి సంస్కరణలు చేపట్టారు. కరుణానిధి పేదల సంక్షేమం, మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారు. స్టాలిన్ కూడా కార్యకర్త స్థాయి నుంచి సీఎం స్థాయికి ఎదిగి పరిపాలనలో తన ముద్ర వేశారు. అయితే నవతరం మాత్రం ఇప్పుడు విజయ్ వైపు మొగ్గుచూపడంతో రాజకీయ సమీకరణాలు మారాయి.అన్నాదొరై.. కరుణానిధి.. స్టాలిన్ వంటి బలమైన నాయకులు ఉన్నప్పటికీ డీఎంకే వరుస విజయాలను పెద్దగా సాధించలేదు.

# ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన

**– ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**



ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మెగా 22(ఎ) భూముల పరిష్కార వేదిక కార్యక్రమాల నిమిత్తం శుక్రవారం ఏలూరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు, ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ కి ఏలూరు జిల్లా కలెక్టర్ ఆఫీసులోని గోదావరి సమావేశపు మందిరం వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఉంగుటూరు ఎమ్మెల్యే పట్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర వడ్డీల కార్పోరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల



వెంకటలక్ష్మి, జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న), జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారా శేషు, పలువురు ఉన్నతాధికారులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు ఉన్నారు.

## రాజకీయ నాయకుల పిల్లలు చదివే స్కూళ్లలో ఫీజులు ఇంకెంత ఉంటాయో ఊహించగలరా

హైదరాబాద్, అమరావతి, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇండియాలో ఈ స్కూల్స్ ఫీజులు చూస్తే ఆస్తులు అమ్ముకోవాల్సిందే. హైయెస్ట్ ఎక్కడంటే ఇప్పటి పరిస్థితుల్లో మధ్యతరగతి కుటుంబాలకు పిల్లలను సాధారణ ప్రైవేట్ స్కూల్లో చేర్పించడం కూడా సులభం కాదు. ఫీజులు లక్షల స్థాయికి చేరుకున్నాయి. మరి కోటీశ్వరులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకుల పిల్లలు చదివే స్కూళ్లలో ఫీజులు ఇంకెంత ఉంటాయో ఊహించగలరా? ఏడాదికి ఒక పెద్ద ఉద్యోగి సగటు జీతం అంత ఫీజు ఇక్కడ ఉంటుంది. దేశంలోనే అత్యంత ఖరీదైన పాఠశాలలు ఏవి? అక్కడ ఫీజులు ఎంత ఉంటాయో తెలిస్తే మీరు నిజంగానే షాక్ అవుతారు. మరి ఆ వివరాలు చూద్దాం, లక్షల్లో ఫీజులు, చూపరులను ఆశ్చర్యపరిచే సౌకర్యాలు.మన దేశంలో కొన్ని స్కూళ్లలో వార్షిక ఫీజులు రూ. 10 లక్షల నుంచి ప్రారంభమై రూ. 22 లక్షల వరకూ వెళు_న్నాయి. ముంబైలోని అంబాని ఇంటర్నేషనల్ స్కూల్ లో చదవాలంటే సంవత్సరానికి దాదాపు రూ. 12 లక్షల నుంచి మొదలై, రూ. 15 లక్షలకు మించి కూడా ఫీజులు వసూలవు తున్నాయి.ఇక అలాగే డెహ్రాడూన్‌లోని ప్రసిద్ధ 'డూన్ స్కూల్' లో కూడా దాదాపు రూ. 15 లక్షల వరకు ఉంటుంది. ఒక సామాన్యుడి జీవితకాల పొదుపు ఇక్కడ కేవలం ఒక ఏడాది ఫీజుతో సమానం అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.అత్యంత ఖరీదైన పాఠశాలలు ఇవే మరి.

## "ఘనంగా సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి -గోదావరి డెల్టా రూపశిల్పికి ఘన నివాళి"



పెంటపాడు మే 15 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: కోస్తాంధ్రను అన్నపూర్ణగా మార్చిన మహనీయుడు, గోదావరి డెల్టా రూపశిల్పి, రైతుల పాలిట దైవంగా నిలిచిన సర్ ఆర్థర్ కాటన్ 223 వ జయంతిని నేడు ఘనంగా రైతు కార్యచరణ సమితి మరియు సర్ ఆర్థర్ కాటన్ రైతు క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పెంటపాడు ఆంధ్రా బ్యాంకు వద్ద ఎదురుగా ఉన్న ఊర చెరువు దగ్గర సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పూర్వపు రైతు కార్యాచరణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి వీర రాఘవరెడ్డి కుమారుడు నల్లమిల్లి విజయానంద రెడ్డి (అంజి), పెంటపాడు గ్రామ మాజీ ఉప సర్పంచులు నల్లమిల్లి చిన్న గోపిరెడ్డి, కొవ్వూరు ప్రసాద్ రెడ్డి లు మాట్లాడుతూ1803 మే 15న ఇంగ్లండ్‌లో జన్మించిన కాటన్ దొర 1821లో భారత్‌కు వచ్చారన్నారు. 1840 సంవత్సరంలో గోదావరి డెల్టా ప్రాంతం కరువు, వరదలతో అల్లాడుతుంటే లక్షల మంది ఆకలి చావులు చూసి చలించి పోయారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి, తన ఉద్యోగాన్ని సైతం పణంగా పెట్టి 1847-1852 మధ్య ధవళేశ్వరం ఆనకట్టను నిర్మించాలని తెలిపారు.కాటన్ దొర సేవలుధవళేశ్వరం ఆనకట్ట కేవలం రూ.15.3 లక్షలతో 3.5 కి.మీ పొడవైన ఆనకట్ట కట్టి 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారని,150 ఏళ్లైనా నేటికీ చెక్కుచెదరకుండా రైతన్నకు అండగా నిలుస్తుందన్నారు.కృష్ణా ఆనకట్ట1852-1855 మధ్య విజయవాడ వద్ద ఆనకట్ట నిర్మించి 13 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేశారని తెలిపారు.కాటన్ కెనాల్స్ 4800 కి.మీ పొడవైన కాలువలు తవ్వించి సాగుతో పాటు నౌకాయానానికి మార్గం వేశారన్నారు.ప్రజల కడుపు నింపడం కంటే గొప్ప ఇంజనీరింగ్ లేదు అని నమ్మిన దొర తెలుగు నేర్చుకుని రైతులతో మమేకమయ్యారని అవినీతి లేకుండా, కూలీలకు సకాలంలో కూలి ఇస్తూ నిర్మాణాలు పూర్తి చేశారని తెలిపారు.ఈ రోజు తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు పాడిపంటలతో కళకళలాడుతున్నాయంటే అది కాటన్ దొర చలువే అని తెలిపారు. అందుకే ప్రజలు ఆయన్ని దేవుడుగా అని కొలుస్తారని వారు తెలిపారు.నా సమాధిపై 'ఇతడు గోదావరి డెల్టా రైతుల కన్నీళ్లు తుడిచాడు' అని రాస్తే చాలు అన్న కాటన్ దొర త్యాగం మరువలేనిది అన్నారు. 1899 జూలై 24న ఆయన మరణించినా, తెలుగు నేల గుండెల్లో చిరంజీవిగా నే నిలిచారని వారు అన్నారు.కాటన్ దొర జయంతి సందర్భంగా యువత ఆయన స్ఫూర్తితో నిస్వార్థ సేవకు అంకితం కావాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు, కర్రీ వరహారెడ్డి కర్రీ శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి ప్రభాకర్ రెడ్డి, మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, కొవ్వూరు విజయభాస్కరెడ్డి,చిర్ల సుధాకర్ రెడ్డి, చిర్ల వెంకటరెడ్డి సత్తి చంద్రారెడ్డి, కొవ్వూరి తాతారెడ్డి వెలగల మంగారెడ్డి, వెలగల శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి అప్పిరెడ్డి, సత్తి ముత్యం వర ప్రసాద్ రెడ్డి, కర్రీ కనిక రెడ్డి కర్రి పద్మ గణేష్ రెడ్డి, కర్రీ నాగ వెంకట భూపాల్ రెడ్డి, కొణతాల నాగరాజు, శంకర్ రెడ్డి మద్దుకూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబరులో నోటిఫికేషన్



అమరావతి, నేటి శుభోదయ ::: ఏపీ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబరులో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. డిసెంబరులోగా ఎన్నికలు పూర్తిచేసి, కొత్త ఏడాది నాటికి నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుంది. జూలైలో బీసీ రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఇప్పటికే 13,291 పంచాయతీల్లో ఓటర్ల జాబితాలు సిద్ధమవ్వగా, పురపాలికల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 1.36 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కరవు రైతుల పాలిట కల్పతరువులు ఈ ట్రాన్స్మిషన్ టవర్లు



**అనంతలో సూర్యుడి సౌరభం, పవన ప్రతాపం**

అనంతపురం, నేటి శుభోదయ ::: ఆధునిక కాలంలో రోజురోజుకు విద్యుత్ వినియోగం అధికమవుతుంది. ప్రతిదీ విద్యుత్ శక్తితోనే నడుస్తోంది. కాలుష్య నివారణలో భాగంగా పెట్రోల్, డీజిల్ కనుమరుగు కానుంది. దీంతో వాహన రంగం పూర్తిగా విద్యుత్ శక్తి మీదనే ఆధార పడుతుంది. ఎలక్ట్రికల్ వాహనాలు బస్సులు, కార్లు ఆఖరుకు ఎలక్ట్రికల్ రైళ్లకు సైతం విద్యుత్తు ఇంధనంగా మారింది. దీనికి తోడు పరిశ్రమలు, ఆసుపత్రులు, ప్రభుత్వ,ప్రైవేటు రంగ కార్యాలయాలతో పాటు మనిషి మనుగడకు విద్యుత్ అత్యవసరమైంది. భవిష్యత్తులో వినియోగం మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ముందు చూపుతో సరికొత్త ప్రణాళికను రూపొందించింది.ప్రపంచ దేశాల్లో భారత్ ఓ వెలుగు వెలగాలి.. అందుకు ప్రస్తుతం జల, థర్మల్ తో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ సరిపోదు. సూర్యుడి సౌర శక్తిని ఒడిసి పట్టుకోవాలి. పవన ప్రతాపంతో విద్యుత్ శక్తిని తయారు చేయాలి. ఉత్పత్తి చేసిన సౌర, పవన విద్యుత్తును సబ్ స్టేషన్ లలో నిల్వ ఉంచాలి. అక్కడి నుంచి దేశం నలుమూలలకు విద్యుత్తును సరఫరా చేయాలి. అందుకు ట్రాన్స్మిషన్ లైన్లను ఏర్పాటు చేయాలని కేంద్రం సంకల్పించింది.

**అపోహలు వీడి ట్రాన్స్మిషన్ల ఏర్పాటుకు భూములివ్వండి**

ట్రాన్స్మిషన్ ఏర్పాటుకు రైతులు, భూ యజమానులు తమ భూమిలో కొంత భాగం లీజుకు, లేదా అద్దెకు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ట్రాన్స్మిషన్ ఏర్పాటు చేస్తే తమ భూమిలో పంటలు పండవన్న అపోహ రైతుల్లో నెలకొంది. వాస్తవానికి ఇది అపోహ మాత్రమే.ట్రాన్స్మిషన్ తో భూమికి, పంటలకు ఎటువంటి నష్టం కలుగదు. ట్రాన్స్మిషన్ కు కేటాయించిన స్థలంలో కాకుండా మిగిలిన భూమిలో ఎటువంటి పంటలైన పండించు కోవచ్చు. ట్రాన్స్మిషన్ కు యిచ్చిన స్థలానికి అద్దె కూడా వస్తుంది.ఇది రైతుకు అదనపు ఆదాయంగా ఉంటుంది. కనుక రైతులు అపోహలు వీడి పంటలు పండించుకోవడమే కాక ట్రాన్స్మిషన్ కు యిచ్చిన స్థలానికి లీజు మొత్తం, లేదా అద్దె రూపంలో అదనపు ఆదాయం పొందవచ్చు. ఇది ఇలా ఉండగా వన్ పవర్ గ్రిడ్ అన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ పచ్చ జెండా ఊపింది. గ్రీన్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టుకు పెద్దపీట వేసింది. దీంతో నిత్యం కరువుతో విలవిలలాడుతున్న రాయలసీమ జిల్లాల్లో కొత్త, కొత్త ప్రాజెక్టులు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికే కర్నూలు జిల్లాలో ఆలూరు, పత్తికొండ, అనంతపురం జిల్లాలో ఉరవకొండ, రాయదుర్గం, కడప జిల్లాలో పులివెందుల, కమలాపురం లతో పాటు కర్ణాటక రాష్ట్రం విజయనగర, దావణ గేరి, చిత్రదుర్గ జిల్లాల్లో సైతం పెద్ద పెద్ద ప్రాజెక్ట లు వస్తున్నాయి.జాతీయ రహదారుల తరహాలో ట్రాన్స్మిషన్ కారిడార్ ను ప్రభుత్వం రూపొందించింది. వాటిని శరవేగంగా పూర్తి చేయించేందుకు ప్రణాళికలు తయారు చేసి యుద్ధప్రాతిపదికన సోలార్, విండ్ పవర్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ ను ట్రాన్స్మిషన్ల ద్వారా సబ్ స్టేషన్లకు సరఫరా చేసే దిశగా అడుగులు వేస్తోంది.కరవు ప్రాంతాలైన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కర్నూల్ జిల్లాలోని పత్తికొండ, ఆలూరు, కడప జిల్లాలోని పులివెందుల, కమలాపురం,కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ, విజయనగర, దావణగెరె జిల్లాలతో పాటు పలు ప్రాంతాలలో త్వరగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సిద్ధమైంది.ఈ ప్రాజెక్టులు కరవు రైతులకు ఉపాధి పనులు కల్పిస్తున్నాయి.దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ, అవకాశాలు కల్పిస్తున్నాయి.సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్ట లతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.ఈ విద్యుత్ పలు రకాల పరిశ్రమలకు, వ్యవసాయానికి, వాణిజ్య రంగానికి ఉపయోగపడుతోంది. ముఖ్యంగా విద్యుత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తికి డిమాండ్ పెరుగుతుండడంతో దానికి అధిక ప్రోత్సాహం లభిస్తోంది.ఇప్పటికే 50 శాతం వరకూ విద్యుత్ ను సోలార్, విండ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి జరుగుతోంది.ఇలాంటి ప్రాజెక్టులు, ట్రాన్స్మిషన్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.దీనితో రాయలసీమతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా అనేక ప్రాంతాలలో ప్రాజెక్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యిచ్చింది. ఈ ప్రాజెక్టులు విస్తృతంగా ఏర్పాటైతే సోలార్, విండ్ శోభగులు మన ప్రాంతాల రూపురేఖలు మార్చనున్నాయి.

# కొల్లేరుపై నివేదిక త్వరగా ఇవ్వండి

**– సిఈసి ఛైర్మన్ గోయల్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ – సిఈసి ఛైర్మన్ గోయల్ తో ఏలూరు ఎంపీ భేటీ– కొల్లేరు పై సుప్రీం కోర్టుకు ఇవ్వాల్సిన నివేదిక ఎప్పటికీ పూర్తి చేస్తారో చెప్పాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి ప్రయత్నించాలని విజ్ఞప్తి– త్వరలోనే నివేదిక తయారు చేసి సుప్రీంకోర్టుకు పంపుతామని హామీ ఇచ్చిన సిఈసి ఛైర్మన్**

**– త్వరలోనే కొల్లేరు రైతాంగానికి శుభవార్తలు**



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::కొల్లేరు ఆక్వా రైతుల కష్టాలకు ముగింపు పలికే రోజు త్వరలోనే వస్తుందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గురువారం రాత్రి ఏలూరు నుంచి ఢిల్లీ బయలుదేరిన ఎంపీకి కొల్లేరుపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ (సిఈసి) ఛైర్మన్ సీపీ గోయల్ విజయవాడ ఎయిర్ పోర్టులో కలిశారు. కాసేపు గోయల్ తో ఎయిర్ పోర్టు లాబీలో భేటీ అయిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు సమస్యపై చర్చించారు. కొల్లేరు పై సుప్రీం కోర్టుకు ఇవ్వాల్సిన నివేదిక ఎప్పటికీ పూర్తి చేస్తారో చెప్పాలని గోయల్ ను కోరిన ఎంపీ, చర్చల సారాంశాన్ని ఢిల్లీ నుంచి మీడియాకు ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. లక్షలాది ఆక్వా రైతుల, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన కొల్లేరు సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరినట్లు ఎంపీ తన ప్రకటనలో తెలిపారు. కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ క్షేత్ర సరిహద్దుల నిర్ణయంలో సుదీర్ఘ జాప్యం జరుగుతుండటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా, అదే సమయంలో స్థానిక ప్రజల న్యాయసమ్మత హక్కులు, జీవనోపాధి కాపాడేలా కాంటూరు కుదింపు అంశం పరిశీలించి త్వరగా సుప్రీం కోర్టుకు నివేదిక సమర్పించాలని ఎంపీ కోరారు. ఈ సందర్భంగా సిఈసి ఛైర్మన్ గోయల్ సానుకూలంగా స్పందించారని, ఏపీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబుతో, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తో కూడా చర్చించినట్లు గోయల్ తెలిపారన్నారు. వీలైనంత త్వరలో నివేదిక సమర్పిస్తామని గోయల్ హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

## కిరణ్ మోరే శిక్షణ శిబిరంకుఎంపికైన మచ్చా దత్త రెడ్డి

**– విజయనగరంలో ప్రత్యేక శిక్షణ**



అనంతపురం, నేటి శుభోదయ ::: అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి భారత మాజీ సెలక్షన్ కమిటీ చైర్మన్ భారత జట్టుకు అనేక మ్యాచ్లకు వికెట్ కీపర్ గా చేసిన కిరణ్ మోరే ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి వికెట్ కీపర్ ల ప్రత్యేక శిక్షణా శిబిరానికి ఎంపికయ్యారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ సెలెక్టర్ ప్రముఖ వికెట్ కీపర్ కిరణ్ మోరే ఆధ్వర్యంలో విజయనగరం లోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నార్త్ జోన్ క్రికెట్ అకాడమీలో ఈ నెల 17వ తారీకు వరకు జరిగే రాష్ట్రస్థాయి వికెట్ కీపర్ల శిక్షణా శిబిరానికి మచ్చ దత్తారెడ్డి ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 మంది సీనియర్ యువ వికెట్ కీపర్ లను ఈ శిక్షణా శిబిరానికి ఆంధ్ర క్రికెట్ సంఘం ఎంపిక చేసింది.జిల్లాకు చెందిన వికెట్ కీపర్ మచ్చా దత్త రెడ్డి ఆంధ్ర రాష్ట్ర జట్టుకి అన్ని గ్రూపులలో ప్రాతినిధ్యం వహించారు. అండర్ 12, అండర్ 14, అండర్ 16, అండర్ 19, అండర్ 23, ఆంధ్ర రంజి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వికెట్ కీపర్ కు ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించడంతో ఆ శిక్షణా శిబిరానికి మచ్చ దత్తారెడ్డిని ఎంపిక చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా పర్యటన





శ్రీ సత్యసాయి జిల్లా, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటన ప్రశాంతంగా ముగిసింది. ఈ పర్యటన సందర్భంగా అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పర్యవేక్షణలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ పరిసరాలు, కాన్వాయ్ మార్గాలు, సభా ప్రాంగణం, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు.భద్రతా విధుల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది.అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడటం జరిగింది.

## అత్యంత ఖరీదు అయిన ( 18 కోట్లు ) పిఈటి స్కాన్ ఒక ప్రభుత్వ ఆసుపత్రిలోనా



అమరావతి, గుంటూరు, నేటి శుభోదయ ::: ఊహకు కూడా అందని విషయం ఇది. కానీ ఈ ఊహాజనిత సంఘటన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో నిజం అయ్యింది. వందల వేల కోట్ల పెట్టుబడితో స్థాపించబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ సైతం ఈ మెషిన్ పెట్టటానికి సాహసించవు.ఎందుకు అంటే వాళ్లు పెట్టే పెట్టుబడికి దాని ద్వారా వచ్చే రిటర్న్స్ లెక్కలు వేసుకుంటాయి కాబట్టి. ఆ స్కాన్ లో పరీక్ష చేయించుకోవాలి అంటే సుమారు 10 వేల నుంచి 30 వేలు ఖర్చు అవుతుంది. పేద వాడికి ఈ పరీక్ష అత్యంత దూరంలో ఉంటుంది. మరి ఎవరన్నా ఆ మెషిన్ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి డొనేట్ చేశారా, ఏదయినా కార్పొరేట్ సంస్థ తమ సిఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా ఇచ్చారా లేక ప్రభుత్వ నిధుల ద్వారానే సమకూర్చారా అనే సమాచారం నా దగ్గర లేకపోయినా. ఆ మెషిన్ ఒక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది అంటే మాత్రం దాని వెనుక ముఖ్య కారణం గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్ అని మాత్రం చెప్పగలను. స్వయంగా డాక్టర్ అయిన ఆయనకు ఆ మెషిన్ విలువ ఏంటి, దాని వల్ల ఎంతమంది పేదలకు అత్యున్నత స్థాయి వైద్య సహాయం అందించగలం అనే ఒక దూరాలచనతో మాత్రమే ఇది సాధ్యం అయింది. లేకి మాటల నేపథ్యంలో లేకి రాజకీయాల్ని నమ్ముకొని బ్రతికే వారికి దాని విలువ తెలియదు. ఒక వేళ తెలిసినా పేదల గురించి ఆలోచించే సున్నిత మనస్తత్వం వారికి ఉండదు. ఇప్పటికే పలు మార్లు చెప్పా మళ్లీ చెబుతున్నా, పెమ్మసాని చంద్రశేఖర్ అనే వ్యక్తి తనకి తాను రాజకీయాల నుంచి వైదొలిగితే తప్ప తనని ఓడించటం ఎవరి తరం కాదు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలకు ఆయన దేవుడు ఇచ్చిన వరం అని అనటానికి నేను ఏ మాత్రం సంకోచించను అని చెప్పక తప్పదు మరి.

## మానవత్వానికి నిలువుటద్దం 'మే ఐ హెల్ప్ యూ' ఫౌండేషన్

**అనాథ వృద్ధురాలికి అంత్యక్రియల కార్యక్రమం**



తాడిపత్రి/యాడికి మే 15 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, సేవయే పరమావధిగా దూసుకుపోతున్న యాడికికి చెందిన 'మే ఐ హెల్ప్ యూ' ఫౌండేషన్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. తాడిపత్రి పట్టణంలో గత కొంతకాలంగా ఒంటరిగా నివసిస్తున్న సఫారే నాగరత్న (71) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించగా, ఆమెకు బంధువులెవరూ లేని స్థితిలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులే ముందుండి అంత్యక్రియలు నిర్వహించారు. స్వకులసాళి ఏపీ ప్రెసిడెంట్ కమలే నగేష్ సమాచారం మేరకు యాడికి నుంచి తాడిపత్రికి చేరుకున్న ఫౌండేషన్ సభ్యులు చందగాని ధ్రువనారాయణ, సాకరే శంకరప్ప, పల్లా శ్రీరంగ, టి. లక్ష్మీకాంతమ్మ వృద్ధురాలి భౌతికకాయానికి హిందూ సాంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.కేవలం అంత్యక్రియలే కాకుండా, 'మే ఐ హెల్ప్ యూ' ఫౌండేషన్ సమాజంలోని వివిధ వర్గాలకు విస్తృతమైన సేవలు అందిస్తోంది. అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు, గర్భిణీలకు రక్తం అవసరమైనప్పుడు ఫౌండేషన్ సభ్యులు స్వయంగా ఆసుపత్రులకు వెళ్లి రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ, పేద విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో వారికి అవసరమైన నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా అందజేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ నిరంతరం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఎవరూ లేని అనాథలు మరణించినప్పుడు, వారికి గౌరవప్రదమైన వీడ్కోలు పలికేందుకు దహన సంస్కారాల వంటి కార్యక్రమాలను కూడా శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రతిఫలం ఆశించకుండా సమాజ శ్రేయస్సు కోసమే పనిచేస్తున్న ఈ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులను తాడిపత్రి, యాడికి ప్రాంతాల ప్రజలు కొనియాడుతున్నారు.

## రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా ముఖ్యమంత్రి ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ బర్త్‌డే వేడుకలు..!!

**– కోరుకొండ ఎన్టీఆర్ విగ్రహం వద్ద మజ్జిగ పంపిణీ చేసిన కామిశెట్టి దొరబాబు..**

**– నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన టిడిపి మహిళ నేత ఖండవిల్లి లక్ష్మి..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ (కేబినెట్ హోదా) జన్మదిన వేడుకలను కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుకొండ బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకుడు, చంద్రబాబు వీరాభిమాని కామిశెట్టి దొరబాబు ఆధ్వర్యంలో వెంకటేష్ పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ప్రయాణికులకు బాటసారులకు, స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి దొరబాబు, మింగి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా రాజానగరం మండలంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకురాలు, ఆంధ్రప్రదేశ్ మహిళ హ్యూమన్ ప్రొడక్షన్ కమిటీ అధ్యక్షురాలు ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో పెందుర్తి వెంకటేష్ జన్మదినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. వెంకటేష్ పుట్టినరోజు కేకు కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలు, ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఫ్రూట్స్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖండవిల్లి లక్ష్మి మాట్లాడుతూ తన రాజకీయ గురువు అయిన పెళ్లికి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఖండవిల్లి లక్ష్మి ఆకాంక్షించారు .అదేవిధంగా సీతానగరం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులకు, చిన్నారులకు వారు పండ్లను పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పెందుర్తి వెంకటేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని టిడిపి నాయకులు ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల ద్వారా ఆయన పుట్టినరోజును జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.



## టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డా॥ మహేష్



మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా స్థానిక ద్వారకా నగర్ కు చెందిన డాక్టర్ తాడిబోయిన మహేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ శుక్రవారం వివిధ అనుబంధ సంఘాల కమిటీలను ప్రకటించింది. డాక్టర్ మహేష్ యాదవ్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పలువురి నాయకుల మన్ననలు పొందుతున్నారు. నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మంగళగిరి చేరుకున్నప్పుడు పాదయాత్ర విజయవంతం కావడానికి, సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి లోకేష్ విజయానికి తమ వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యాదవ్ మాట్లాడారు. టీడీపీ నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షునిగా పార్టీ బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఆర్ఎంపీ డాక్టర్లతో కలిపి సుమారు 300 మంది డాక్టర్స్ కుటుంబాలు ఉన్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను డాక్టర్స్ కుటుంబాల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మంత్రి నారా లోకేష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బొడ్డమానుపాకల్లో బీసీవై పార్టీ పర్యటన

**పార్టీలో గ్రామస్తుల చేరిక: బీసీవై పార్టీజిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్**



గూడెంకొత్తవీధి, నేటి శుభోదయ,మే 15: గూడెంకొత్తవీధి మండలం బొడ్డమానుపాకలు గ్రామంలో బీసీవై పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కిల్లో రాజన్ పర్యటించారు. గ్రామస్తుల పిలుపుమేరకు గ్రామానికి చేరుకున్న ఆయన ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భూమి పట్టాలు మంజూరు చేయడం, పెండింగ్‌లో ఉన్న పీఎం జన్‌మన్ బిల్లులను విడుదల చేయడం, మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పార్టీ చేస్తున్న పోరాటం నచ్చి పలువురు గ్రామస్తులు బీసీవై పార్టీలో చేరినట్లు కిల్లో రాజన్ తెలిపారు. పార్టీలో చేరిన వారికి సాదరంగా స్వాగతం పలికినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాంగి నవీన్, యూత్ అధ్యక్షుడు సాగిన ప్రసాద్, నాయకులు గెమ్మెలి సుందర్రావు, జి. బాలరాజు, సుందర్‌రావు, సన్యాసిరావు, శోభన్‌బాబు, ఆనంద్, చిన్నయ్య, రమేష్, సన్నం నాయుడు, వసంతకుమారి, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యాలు, పరిశుభ్రతపై ఈవో శీనానాయక్ సమీక్ష -- అధికారులకు కీలక ఆదేశాలు



విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):– శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈఓ వి.కె. శీనా నాయక్ ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ )తో కలిసి శుక్రవారం మధ్యాహ్నం మహా మండపం 4వ అంతస్తులో ఇంజినీరింగ్, శానిటేషన్, ప్రధాన విభాగాల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇంద్రకీలాద్రి ముఖ ద్వారం అయిన దుర్గా ఘాట్ (స్నానాల రేవు) నుండి కనకదుర్గ నగర్, ఘాట్ రోడ్డు, మహా మండపం సహా ఆలయ ప్రాంగణమంతా అత్యంత శుభ్రంగా ఉంచాలని ఈవో ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఘాట్ రోడ్డు టోల్ గేట్ నుండి 'ఓం' టర్నింగ్ వరకు రోడ్డు బలోపేత పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పనుల నిమిత్తం కొన్ని రోజుల పాటు ఘాట్ రోడ్డును మూసివేసే అవకాశం ఉన్నందున, ఆ సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కనకదుర్గ నగర్ లో మౌలిక వసతులను మరింత పెంపొందించాలని సూచించారు. ప్రతి ఇంజినీరింగ్ అధికారి కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించాలని ఈవో స్పష్టం చేశారు. ఏఈ, డీఈ లు సమన్వయంతో వ్యవహరిస్తూ సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. భక్తులకు అందించే అన్నప్రసాదాల నాణ్యతను మరింత పెంచాలని, అత్యంత శుచిగా, రుచికరంగా భోజనం అందించాలని ఆదేశించారు. అదేవిధంగా, వేసవి దృష్ట్యా అన్ని ప్రాంతాల్లో భక్తులకు నిరంతరం తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ఈవో శీనా నాయక్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఇంజినీరింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాచవరంలోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం





విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):– మాచవరంలోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. శుక్రవారం ఉదయం నుండే భారీ సంఖ్యలో భక్తులు దేవస్థానానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు నిరంతరాయంగా కొనసాగగా, 10 వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తిపూర్వకంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని ముందుగా స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను బొండా ఉమ అభినందిస్తూ మాట్లాడుతూ అన్నదానం అనేది మహాదానం ఆకలితో ఉన్న వారికి ఆహారం పెట్టడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదు ఇంత పెద్ద ఎత్తున వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం నిజంగా అభినందనీయం అని పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో దేవాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా సమాజంలో సేవాభావాన్ని పెంచే కేంద్రాలుగా దేవస్థానాలు నిలుస్తున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధంగా అన్నప్రసాద వితరణ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన దేవస్థాన కమిటీ సభ్యులు, దాతలు, వాలంటీర్లు అందరికీ ప్రత్యేక అభినందనలను ఉమా తెలియజేసారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని అని కోరారు. దేవస్థాన ఛైర్మన్ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భక్తులకు సేవ చేయాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు పెద్ద ఎత్తున సహకరించడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు, 10 అన్నప్రసాద కౌంటర్లు, తాగునీటి సదుపాయాలను, విశ్రాంతి ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, వల్లభనేని సతీష్, తోట పాండు, బొమ్మదేవర రత్నకుమారి, స్థానిక నాయకులు, భక్తులు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై అవగాహన సదస్సు



యాడికి మే 15 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక మండల కేంద్రంలోని ఆర్డీటీ పాఠశాల ఆవరణలో బాలబాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కిశోరి వికాసం కార్యక్రమంపై ఒక ప్రత్యేక అవగాహన సదస్సును అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ సెషన్స్‌లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా కౌమార దశలోకి ప్రవేశిస్తున్న టీనేజ్ అమ్మాయిలు, అబ్బాయిలు ఎదుర్కొనే శారీరక మరియు మానసిక మార్పుల గురించి నిపుణులు ఈ సందర్భంగా లోతుగా వివరించారు. ఈ సదస్సులో లైంగిక పునరుత్పత్తి వ్యవస్థపై శాస్త్రీయ అవగాహన కల్పించడంతో పాటు, ఆ వయసులో తీసుకోవాల్సిన పౌష్టికాహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సమాజంలో ప్రాణాంతకంగా మారిన హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వంటి వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వాటి వ్యాప్తికి గల కారణాలు మరియు నివారణ మార్గాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యంపై సరైన అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రతినిధి లలిత, అంగన్‌వాడీ టీచర్ హేమావతి, విజయలక్ష్మి, అమరావతి తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడింది.

## జీజీహెచ్ లో ఘటనకు కారకులైనవారిపై చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే గద్దె

విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):– విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ ద్వారా తొలగించిన అవయవాలను కుక్కలు పీక్కు తినడం ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెల్లడించారు. గురువారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన "తొలగించిన అవయవాలను కుక్కలు పీక్కు తినడం" వార్తపై తూర్పు ఎమ్మెల్యే శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వేంకటేశ్వరరావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఘటనకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జరిగిన సంఘటనపై విచారణ చేస్తున్నట్లు, కారకులైనవారిపై తక్షణం చర్యలు తీసుకొని, సస్పెండ్ చేస్తామని డాక్టర్ వేంకటేశ్వరరావు తెలియజేశారని గద్ధె చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గద్దె సూపరింటెండెంటుకు సూచించారు.

## ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలపై వినతిపత్రాలను తీసుకున్న ఎమ్మెల్యే గద్దె




విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):– నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. పటమట, అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె స్వయంగా హాజరై ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం తన కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజాదర్బార్ కార్యాక్రమంలో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పారు. ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించడం, ఆర్థిక అంశాలతో ముడిపడిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా అధికారులకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి వెళుతుందని, అందువల్ల సాధ్యమైనంత త్వరగా ఆ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అందువల్ల నియోజకవర్గంలో జరిగే ప్రజాదర్బార్ కార్యాక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకుని వారి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే గద్దె కోరారు. ఈ కార్యక్రమములో ముమ్మనేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, దయాల శిరీషాగాంధీ, కొక్కెర తిరుపతయ్య, నాదెళ్ల రాజేష్, పెద్ది అన్నారావు, పడాల గంగాధర్, శింగంశెట్టి రమేష్, గళ్లా శ్రీను, పోలిపల్లి కృష్ణ, ముని పోలిపల్లి, కర్రి రాజేష్, మొకర రమణ తదితరులు పాల్గొన్నారు.

## "డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడు "కాటన్'



పెంటపాడు మే 15 గోదావరి డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు అన్నారు . స్థానిక పోలీస్ స్టేషన్ ప్రక్కన ఇరిగేషన్ కార్యాలయ వద్ద ఉన్న సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షులు సర్కార్బల్ విగ్రహం వద్ద శుక్రవారం కాటన్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుగా సర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ 1803 మే 15న ఇంగ్లాండ్లో జన్మించిన కాటన్ భారతదేశానికి వచ్చి ఇక్కడ ప్రజలు రైతాంగం పడుతున్న అష్ట కష్టాలను చూసి వేల కిలోమీటర్లు గుర్రంపై గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి డెల్టా కాలువలను తవ్వించారన్నారు. కాటన్ మహాశయుడు గోదావరి కాలువలను తవ్వించడం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందన్నారు. ఈ ఆనకట్ట నిర్మాణ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి తన ఉద్యోగాన్ని సైతం ఫణంగా పెట్టారన్నారు. నాడు ఆనకట్ట నిర్మాణానికి 15. 3 లక్షల వ్యయంతో 3.5 కిలోమీటర్ల పొడవైన ఆనకట్ట కట్టి పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని అన్నారు. డెల్టా రైతుల కన్నీళ్లు తుడిచి వారికి పట్టెడన్నం పెట్టిన మహనీయుడు ఆయనని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బర్ల జయ రాంబాబు, మాజీ పంచాయతీ వార్డు సభ్యులు, ఉండ్రాజవరపు రాజు, రెడ్డి శ్రీనివాస్, బండారు రాంబాబు, సిరప్ పోలయ్య సిరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి




విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):– నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ ఏ. జె. సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం వద్దేట కాలనీ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ ఏ. జె. సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు. ప్రతి శుక్రవారం తమ ఇంట్లో మరియు ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎర్రకాలువ పనులు త్వరలో పూర్తి చేస్తాం :ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం మే 15,(అవినాష్ మారంపూడి నేటి శుభోదయ)ఎర్ర కాలువ ఆధునికీకరణ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరం, అప్పారావు పేట గ్రామాల్లో జరుగుతున్న ఎర్రకాలువ మరమ్మతులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో ఎక్కడా లోపాలు లేకుండా పనులు జరిగే విధంగా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. నాణ్యతలేని అరకొర పనుల వల్ల తరచుగా గండ్లు పడుతున్నాయన్నారు. స్థానిక రైతులు, ప్రజలు పనుల నాణ్యతను పరిశీలించాలని కోరారు. వీరంపాలెం,అప్పారావుపేట, మాధవరం, జగన్నాధపురం తదితర గ్రామాల మీదుగా ప్రవహించే ఎర్రకాలువ పరిసర ప్రాంత పంటలు ప్రతి సంవత్సరం వానాకాలంలో ముంపుకు గురవుతున్నాయని అన్నారు. గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో పర్యటించి సమస్యను అధ్యయనం చేశామని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి శాసనసభలో అనేకసార్లు చర్చించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి రామానాయుడు ల సహకారంతో ఎర్రకాలువ ఆధునీకరణకు రూ. 2.70కోట్లు మంజూరయ్యాయని,ప్రస్తుతం రూ. 67లక్షల తో ఈ పనులు చేస్తున్నామని తెలిపారు. మాధవరం నుంచి నిడదవోలు వైపు బ్రిడ్జి నిర్మాణానికి రూ. 9 కోట్లు అంచనా వ్యయం అవుతుందని అన్నారు. నిధుల కొరత కారణంగా ఆలస్యమవుతుందన్నారు. మంత్రి దుర్గేష్ తోఈ అంశం చర్చించామని త్వరలోనే నిధులు మంజూరవుతాయని అన్నారు. ప్రస్తుతానికి 18లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. కాలువగట్టుకు మలుపుల వద్ద 6చోట్ల గండ్లు పడ్డాయని వాటిని పూడ్చి గట్టు పటిష్టం చేస్తామని అన్నారు. గట్టు మరమ్మతులనిమిత్తం సొంత భూమిని ఇచ్చిన రైతులు ఆచంట లక్ష్మణరావు, సుబ్బారావులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎర్రకాలువ పనులు పూర్తయితే సుమారు 25వేల ఎకరాలకు ముంపు నివారణ అవుతుందని అన్నారు. ఎర్రకాలువ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తదితరులకు, రైతుల తరపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర కాలువ ఏఈ అనిల్ ఎమ్మార్వో రాజరాజేశ్వరి, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ,అడప ప్రసాద్,బండారు నాగరాజు, ఆకుల తాతారావునీటిసంఘం అధ్యక్షులు అడ్డగర్ల ప్రసాద్,నార్పిరెడ్డి వీరన్న గరగా విష్ణు ప్రియా,బాలం కృష్ణ , గంధం రామకృష్ణ,పాలూరి వెంకటేశ్వరరావు, సిద్ధ వీరన్న, చాపల రమేష్, మద్దాల మణికుమార్, గంధం ఏడుకొండలు, వాడపల్లి సుబ్బరాజు, పసుమర్తి రామ లక్ష్మణ్, నారపరెడ్డి దొరబాబు, పసల కొండ, బేతినగిరి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## “రైతు బాంధవుడు కాటన్ దొర :ఎమ్మెల్యే బొలిశెట్టి.”



తాడేపల్లిగూడెం మే 15 (అవినాష్ మారంపూడి నేటి,- శుభోదయ)::: గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించిన కాటన్ దొర రైతుబాంధవుడని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పడాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం కాటన్ దొర జయంతిని నిర్వహించారు. కాటన్ దొర విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జిల్లాల రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి,ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ ఈ ప్రాంత ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. గత ప్రభుత్వాలు కాటన్ నిర్మించిన డెల్టా వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలువలు పూర్తిస్థాయిలో ప్రవాహం లేక శివారు ప్రాంతాల గ్రామాలకు సాగునీరు చేరడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డెల్టా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ వహించి మరమ్మతులు చేపట్టామని తెలిపారు.విదేశీయుడైనా కాటన్ మహాశయుడిని ఇప్పటికీ ప్రజలు గుర్తు పెట్టుకుని దేవుడిలా ఆరాధించటం ఎంతో గొప్పవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్, మద్దాల మణికుమార్,కామిశెట్టి శ్రీనివాస్,వాడపల్లి సుబ్బరాజు, పసల కొండ, కొనగళ్ల హరనాథ్, రామ లక్ష్మణ్, బైనపాలేపు ముఖేష్, పసల కొండ, నేలపాల నీలపాల దినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవంటున్న రూరల్ సీఐ పి ప్రభాకర్ రావు.




బాపట్ల నేటి శుభోదయ మే 15 :గత రాత్రి యల్ వి ఆర్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి బాపట్ల రూరల్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన డ్రైవర్లు ఈరోజు కోర్టులో హాజరపరచగా ఎల్వీఆర్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ కు 5000 రూపాయలు జరిమానా 7 రోజులు జైలు శిక్ష విధించారని బాపట్ల రూరల్ సిఐ ప్రభాకర్ తెలిపినారు. ఇకపై ప్రతి రోజు కూడా స్పెషల్ డ్రైవ్ లు కండక్ట్ చేస్తున్నారు అని ద్విచక్ర వాహనదారులు మరియు కార్లు ఆటో డ్రైవర్లు అనగా వాహనములు నడిపే ప్రతి ఒక్కరికి తెలియజేయునది ఏమనగా మద్యం సేవించి వాహనం నడిపినను వారిని వెంటనే ఎలాంటి అంతరాయం లేకుండా కోర్టులో హాజరు పెట్టగా వారికి ఏడు రోజులు జైలు శిక్ష ,5000/వేల రూపాయలు జరిమానా విధించబడును అని తెలియజేసినారు. కావున జాగ్రత్త వహిస్తూ మద్యం సేవించకుండా వాహనముల నడపవలెనని,వాహనములను నడుపు వారు వారి యొక్క కుటుంబాలను గుర్తించుకుని వాహనములు నడపవలెనని బాపట్ల రూరల్ సీఐ పి ప్రభాకర్ రావు తెలియజేసినారు.




## చేజర్ల కోటేశ్వరమ్మ ఆదర్శనీయురాలు

### బాపట్ల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు



బాపట్ల నేటి శుభోదయమే 15:బాపట్ల పురపాలక సంఘంలో వరుసగా నాలుగు సార్లు కౌన్సిలర్గా గెలుపొంది వార్డు అభివృ ద్ధి కోసం నిత్యం కృషి చేసిన చేజర్ల కోటేశ్వరమ్మ ఆదర్శనీయులని బాపట్ల బుడా చైర్మన్ మరియు బాపట్ల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు పేర్కొన్నారు. చేజర్ల కోటేశ్వ రమ్మ నాలుగవ వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ఒకసారి గెలవడమే కష్టమైన ఈ రోజుల్లో నాలుగు సార్లు గెలిచి ప్రజల మన్నలు పొందిన కోటేశ్వరమ్మ అందరికీ ఆదర్శ అన్నారు మాజీ మునిసిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాశరావు మాట్లాడుతూ ఎంపీలు, ఎమ్మెల్యేలుగా నాలుగైదు సార్లు గెలిచినవారు ఉంటారే గానీ కౌన్సిలర్లుగా నాలుగు సార్లు గెలిచిన వారు చేజర్ల కోటేశ్వరమ్మ ఒక్కరే ఉన్నారని గుర్తు చేసుకున్నారు. చేశారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులుమాజీ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన నాయకులు టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు గోలపాల శ్రీనివాసరావు, స్టేట్ డైరెక్టర్ మందపాటి ఆంధ్రయ, బాపట్ల జనసేన ఇంచార్జ్ శ్రీమన్నారాయణ, కర్పూరపు రామారావు, కళ్ళం హరినాద్ రెడ్డి, జిట్టా శ్రీనివాసరావు, గిరిజారాణి, కూచిపూడి శ్యాంసుందర్, కర్పూరపు వాసు, ఉప్పాల మురళి,కోటికలపూడి సురేష్, నక్క వీరారెడ్డి, చేజర్ల వెంకయ్య,అంకాల శ్రీనివాసరావు, సురగాని మురళి, తాత చిన్నబాబ, గంట నవీన్, ఆకుల శ్రీనివాసరావు,ఉప్పాల కృష్ణయ్య గౌడ్, శీలం శ్రీనివాసరావు, చేజర్ల రామకృష్ణ, చేజర్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల రక్షణకే హెల్మెట్ స్పెషల్ డ్రైవ్

**: బాపట్ల పట్టణ సిఐ రాంబాబు తనిఖీలు.**



బాపట్ల నేటి శుభోదయమే 15:బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు, బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో చీల్ రోడ్ సెంటర్లో హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిళ్లు నడుపుతున్న వాహనదారులను పోలీసులు అడ్డుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి అపరాధ రుసుము (ఫైన్) విధించడంతో పాటు, రహదారి భద్రతపై వారికి ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి.ఐ రాంబాబు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం పోలీసుల కోసం కాదని, ప్రతి ఒక్కరి ప్రాణ రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి ఎలా తప్పించుకోవచ్చో వాహనదారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ప్రతి ఒక్క వాహనదా రుడు ప్రతిరోజు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి ఇది భారంగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలని సిఐ రాంబాబు వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రాంబాబు ఎస్ఐలు ఎస్సై విజయ్ కుమార్ , మహిళా ఎస్సై నస్రీన్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల భద్రత అందరి బాధ్యత చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్



బాపట్ల నేటి శుభోదయమే 15:మహిళల భద్రత కేవలం వారి బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ద్వారానే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలమని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో మహిళల రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి అండగా ఉన్న చట్టాల గురించి ఆయన ప్రత్యేకావగాహన కల్పించారు. ఆపద సమయాల్లో మహిళలు ధైర్యంగా ఉండాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ, మహిళా భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్ లో దేవనార్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసిన టీడీపీ యువనేత ‘పెందుర్తి అభిరామ్’

**- పెందుర్తి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు భోజనాలు వడ్డించి, టూత్ బ్రష్, సోప్స్, అవసరమైన నిత్యావసర వస్తువులు పంపిణీ..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త (క్యాబినెట్ మంత్రి హోదా), రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజవర్గం, రాజమండ్రి తదితర ప్రాంతాలలో వెంకటేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్స్ పంచారు. అదేవిధంగా టిడిపి యువనేత పెందుర్తి అభిరామ్ చేతుల మీదుగా హైదరాబాద్ లో (దేవనార్ అంధ విద్యార్థులు ఫౌండేషన్) దేవనార్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులకు పలు రకాల వంటకాలతో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వివిధ వంటకాలతో తయారుచేసిన భోజనాలను అభిరాం స్వయంగా తన చేతులతో అంద విద్యార్థులకు వడ్డించారు. అలాగే హాస్టల్ లో నివసించే విద్యార్థులకు వాడుకునేందుకు టూత్ బ్రష్, సోప్స్ మరియు వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ఉచితంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పెందుర్తి అభిరామ్ సన్నిహితులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలోకి వైసిపి నేతల భారీ వలస..!!

**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమక్షంలో పార్టీలో చేరిక..!!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గుమ్ములూరు (జగన్నాథపురం) గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సామాజికవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సమక్షంలో వీరంతా జనసేన కండువా కప్పుకుని అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీలో చేరిన వారిలో గుమ్ములూరు గ్రామానికి చెందిన ముఖ్య నేతలు - కాటే కృష్ణ ప్రసాద్, చిన్నం వెంకటరమణ, దారా వెంకటేశ్వర్లు, గొర్రెల సుబ్బారావు, కాతా పండురాజు, గుమ్మడి రవికుమార్.. వీరికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ..'జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు జనసేనలోకి రావడం శుభపరిణామన్నారు. గుమ్ములూరు గ్రామ అభివృద్ధికి, అలాగే నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా మా ప్రభుత్వం పనిచేస్తుందని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి. అందరం కలిసికట్టుగా నియోజకవర్గ ప్రగతికి శ్రమిద్దాం.పార్టీలో చేరిన వైసిపి నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నాయకత్వంలో రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## మహానాడు 2026 వర్చువల్ పద్ధతిలో నిర్వహణ




తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టే మహానాడు కార్యక్రమం ఈసారి రెండు రోజుల పాటు వర్చువల్ పద్ధతిలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆదేశించారురాష్ట్ర కమిటీ సభ్యులు మొత్తం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారుమహానాడును ఆన్లైన్లో జరపాలని చంద్రబాబు నిర్ణయం పొదుపు చర్యల్లో భాగంగా కీలక నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబుఎన్టీఆర్ భవన్లో స్టేజీ ఏర్పాటు చేసి ఆన్లైన్లో నిర్వహించాలని నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా 1,845 క్లస్టర్లలో స్క్రీన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం ఎన్టీఆర్ భవన్ నుంచి పొలిట్బ్యూరో సభ్యులు పాల్గొనేలా ఏర్పాట్లుఈ నెల 27, 28న పార్టీ పండుగ మహానాడు కార్యక్రమం

## యుక్తవయసులో అవగాహనతోనే ఆరోగ్య రక్షణ




పులిచెర్ల, మే 15,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల గ్రామ సచివాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం “కిషోరి వికాసం” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలబాలికలకు శారీరక, మానసిక, భావోద్వేగ మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత, లైంగిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. యవ్వన దశలో సహజంగా జరిగే శారీరక మార్పులను అర్థం చేసుకొని పరిశుభ్రత పాటించడం అవసరమని ఐసీడీఎస్ సూపర్వైజర్లు సుహాసిని, విజయలక్ష్మి తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ ప్రమీల మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాప్తి కారణాలు, నివారణ చర్యలు, చికిత్స విధానాలపై వివరించారు. ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపకుండా సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. యువతకు సరైన అవగాహన, పోషకాహారం, మానసిక మద్దతు అందితే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా ‘శ్రీ లలిత కూచిపూడి నాట్యాలయం’ వారి నృత్య ప్రదర్శన




విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శుక్రవారం సాయంత్రం జరిగిన ‘ధర్మపథం’ సాంస్కృతిక కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. రామచంద్రాపురం నుండి విచ్చేసిన శ్రీ లలిత కూచిపూడి నాట్యాలయం కళాకారులు ప్రదర్శించిన నాట్యాలు ప్రేక్షకులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచాయి.గురువు వి. లలిత నాయుడు ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్య ముద్రలు అలరించాయి. ముఖ్యంగా ‘అయిగిరి నందిని’ ప్రదర్శనలో అమ్మవారి ఉగ్రరూపాన్ని, ‘నవదుర్గలు’ ప్రదర్శనలో దేవి నవ రూపాలను కళాకారులు తమ అభినయంతో అద్భుతంగా కళ్లకు కట్టారు. ‘అష్టలక్ష్మీ నృత్యం’, ‘నరసింహ కౌతం’ వంటి అంశాలతో దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ వేడుకను భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. ఆధ్యాత్మిక వాతావరణం: ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ నృత్య ప్రదర్శనలు ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభను మరింత పెంచాయని భక్తులు కొనియాడారు.కార్యక్రమం ముగిసిన అనంతరం ఆలయ అధికారులు కళాకారులను సత్కరించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సాంస్కృతిక వైభవాన్ని వీక్షించి, ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ జగన్మాత సన్నిధి



విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):- విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానానికి శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేసవి కాలం దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో, ఉదయం నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు భక్తుల రద్దీ అత్యధికంగా కొనసాగింది.ఆలయ సంప్రదాయాల ప్రకారం, భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు, ఉదయం 10:30 గంటలకు అంతరాలయ దర్శనాన్ని నిలిపివేశారు. తిరిగి మధ్యాహ్నం 1:40 గంటలకు అంతరాలయ దర్శనాన్ని పునఃప్రారంభించి భక్తులను అనుమతించారు.దేవస్థాన ఈఓ ఆలయ క్యూలైన్లను సందర్శించి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దర్శనం సజావుగా సాగేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వేసవి ఎండల దృష్ట్యా క్యూలైన్లలో ఉన్న భక్తులకు నిరంతరం మంచినీరు, మజ్జిగ సరఫరా చేయాలని, ఎండ నుండి రక్షణకు ఏర్పాటు చేసిన చలువ పందిళ్లను పర్యవేక్షించాలని సూచించారు.సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి, భక్తులతో మర్యాదపూర్వకముగా వ్యవహరిస్తూ దర్శనం త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని ఈఓ సూచనలు ఇచ్చారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శుక్రవారం ఉదయం సితార గ్రౌండ్స్, విద్యాధరపురం లో ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా గ్రౌండ్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. స్టాల్స్ వద్ద గ్యాస్ సిలిండర్ వంట సామాగ్రి పెట్టి వంటరాదని, కామన్ కిచెన్ లోనే వంట చేసుకోవాలని, ఎటువంటి అగ్ని ప్రమాదం జరగకుండా ఖచ్చితంగా అగ్నిమాపక చర్యలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 22న గూడెంలో టిడిపి జిల్లా మినీ మహానాడు




తాడేపల్లిగూడెం మే 15 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) ఈనెల 22వ తేదీన తెలుగుదేశం పార్టీ పశ్చిమగోదావరి జిల్లామినీ మహానాడు కార్యక్రమం తాడేపల్లిగూడెం పట్నంలో జరగనున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి) తెలిపారు. శుక్రవారం పలువురి విలేకరులతో ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మాగంటి కళ్యాణ మండపంలో సాయంత్రం ఐదు గంటలకు మినీ మహానాడు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మహానాడులో వివిధ ప్రధాన అంశాలపై తీర్మానాలు చేయనున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు టిడిపి రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. జిల్లాలోని కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొనాలని నియోజకవర్గ ఇన్చార్జ్, భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు తెలిపారు..

## ప్రజలు మెచ్చిన నాయకుడు = దేశపాగ నరసింహ

**ప్రజలు మెచ్చిన నాయకుడు ఇచ్చిన మాట తప్పని సేవకుడు= సర్పంచ్ దేశపాగ నరసింహ**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. ఈ మధ్యకాలంలో చాలామంది మహిళలకు అలాగే పురుషులకు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి పుస్తే మెట్టెలు ఇచ్చి ప్రజలలో ఒక్కడిగా నిలిచాడు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తూ గ్రామంలో ఎలాంటి సమస్యలున్న అడిగిన వెంటనే స్పందిస్తున్న సర్పంచ్.. కల్వకుల్ కిరణ్ కు పుస్తె మెట్టెలు కానుకగా బహుకరించడం జరిగింది అదేవిధంగా సంఘం మైసయ్య కు పుస్తెమెట్టలు కానుకగా బహుకరించడం జరిగింది ఈ విధంగా గ్రామంలో చాలా మందికి ఇవ్వడం ఇవ్వడంతో.. గ్రామస్తులు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు. అందుబాటులో ఉన్న లేకున్నా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో.. ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ కాశకోని జగదీష్ గౌడ్ దంపతులు మాజీ వార్డు సభ్యులు మరియు కల్వకోల్ జంగయ్య కల్వకోల్ మహేందర్ 4వ వార్డు నెంబర్ గోరి చంద్రయ్య కర్రే సత్తయ్య హబీబ్ సమక్షంలో ఈ యొక్క పుస్తెమెట్టెలు అందజేయడం అని ఈ సందర్భంగా పత్రిక విలేకరులకు తెలియజేశారు

## యూఏఈకి భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**: భారత దేశ ప్రధాని మంత్రి మోదీ**



అబుదాబీ, న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" స్పెషల్ కరస్పాండెంట్) ::: ప్రస్తుతం యూఏఈ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. అబుదాబీ ఎయిర్‌పోర్టులో ప్రధాని మోదీకి యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ అల్ నహ్యాన్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరు దేశాధినేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తనకు అపూర్వ స్వాగతం పలికినందుకు యూఏఈ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు.గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో యూఏఈని కూడా టార్గెట్ చేయడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఈ దాడులను భారత్ ఖండిస్తోందని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో యూఏఈ సంయమనం పాటించడం అభినందనీయమని కూడా చెప్పారు. యూఏఈలోని భారతీయుల రక్షణకు చర్యలు తీసుకున్నందుకు కూడా ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. అక్కడి భారతీయులను యూఏఈ సొంత కుటుంబంలా చూసుకుందని చెప్పారు. ఇందుకు భారత ప్రభుత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు చెబుతోందని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ యూఏఈకి అండగా ఉంటుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ చర్చలు, దౌత్యానికే ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో భద్రమైన స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొల్పేందుకు తాము తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.ఇక ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు కీలక అంశాల్లో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు, ఎల్‌పీజీ సరఫరా, షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు, భారత్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించి ఇరు దేశాధినేతల సమక్షంలో అధికారులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. యూఏఈ తరువాత నెదర్లాండ్స్, స్వీడెన్, నార్వే, ఇటలీ దేశాల్లో కూడా ప్రధాని మోదీ పర్యటిస్తారు.

## తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల్లో రాజ్ ఆచార్యకు "డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు"




నేరెడ్ మెట్ , మే 15, ప్రభాత వార్త :తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మెడ్చల్ జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సైకాలజిస్ట్ రాజ్ ఆచార్యకు ప్రతిష్టాత్మక "డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు" ప్రదానం చేశారు. ఈ అవార్డును మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందజేయడం విశేషం.ఈ సందర్భంగా రాజ్ ఆచార్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో సైకాలజిస్టుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం, కుటుంబ సమస్యలు, యువతలో పెరుగుతున్న వ్యసనాలు, ఆత్మహత్యలు, హత్యలు వంటి అనేక సామాజిక సమస్యలను అరికట్టడంలో సైకాలజిస్టుల సేవలు ఎంతో అవసరమని అన్నారు. ప్రతి రోజు సమాజంలో చోటుచేసుకుంటున్న సమస్యలను విశ్లేషించి, సరైన మార్గదర్శకత్వం ఇవ్వగల సామర్థ్యం సైకాలజిస్టులకు ఉందని తెలిపారు.అలాగే ప్రతి రంగంలో సైకాలజిస్టుల సేవలు అవసరమైనప్పటికీ, ప్రభుత్వ స్థాయిలో ఇంకా వారికి తగిన గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు, సేవల వినియోగం పూర్తిస్థాయిలో లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సైకాలజిస్టుల వృత్తి పరమైన అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు డాక్టర్ ముత్యూరి రామచందర్ సైకాలజిస్టులకు రాష్ట్ర స్థాయి కౌన్సిల్ ఏర్పాటు చేసి, వృత్తి పరమైన గుర్తింపు కల్పించేందుకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సైకాలజిస్టులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా అసోసియేషన్ చురుకుగా పనిచేస్తోందని తెలిపారు.యువ సైకాలజిస్టులు, సైకాలజీ విద్యార్థులు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ సభ్యత్వం తీసుకొని, సంస్థ నిర్వహించే అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని రాజ్ ఆచార్య పిలుపునిచ్చారు.అసోసియేషన్‌లో చేరదలచిన వారు రాజ్ ఆచార్యను 9059958271 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

## నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్రం వైఫల్యం

**-- ఎన్‌టీఏను రద్దు చేయాలి**

**డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ లీకేజీ ప్రభుత్వమా**

**నీట్ పేపర్ లీక్‌పై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ, డాక్టర్స్ సెల్ : డా.వీరన్న నాయక్**



మహబూబాబాద్ / నేటి శుభోదయ : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షలలో వరుసగా జరుగుతున్న అవకతవకలు దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, డాక్టర్స్ సెల్ నాయకుడు డా. వీరన్న నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మే 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ ఆరోపణలు వెలుగులోకి రావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన సుమారు 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని పేర్కొన్నారు. వరుసగా పరీక్షా పత్రాలు లీక్ అవుతుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. 2024లో కూడా నీట్ పరీక్షల నిర్వహణపై వివాదాలు తలెత్తిన విషయాన్ని గుర్తుచేస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ లీకేజీ ప్రభుత్వమా?" అని ప్రశ్నించారు. 180 ప్రశ్నలు లో 135 ప్రశ్నలు వరకు లీక్ అయ్యాయన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఈ ఘటనపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఎన్‌టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)ను వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన కొత్త పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గౌతమికి పరామర్శ.. పండ్లు అందజేత

**చిన్నగూడూరు మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్**



చిన్నగూడూరు/నేటి శుభోదయ : మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం మేగ్యాతండా గ్రామానికి చెందిన బాదావత్ గౌతమి భర్త సిరి ఇటీవల చిన్న సర్జరీ చేయించుకోవడంతో, ఆమెను చిన్నగూడూరు మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పండ్లు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూగులోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా గౌతమి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రక్షణ కరువైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**వడగళ్ల వానతో తడిసి ముద్దైన ధాన్యం. హమాలీల కూలి డబ్బులు చెల్లించని ఐకెపి.ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి**



ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 15:యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా వడ్ల కొనుగోలు చేస్తున్నారు ఖర్చు డబ్బులు ఇవ్వలేదని ధాన్యం ఎత్తివేత ఆపడం చేత ఈరోజు వడగళ్ల వానకు రైతు ధాన్యం తడిసి ముద్దయి అయోమయంలో రైతన్నలు వెంటనే చింతపట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా వడ్ల కొనుగోలు సెంటర్ ని మార్చాల్సిందిగా రైతులు వేడుకుంటున్నారు. రక్షణ లేకుండా వడ్ల కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న ఐకెపి యాజమాన్యం. ఆరుకాలం కష్టపడ్డ రైతుకు వడగళ్ల వానతో కన్నీరు మున్నీరైతున్న రైతన్నలు ఉన్న మద్దతు ధర కాస్త తగ్గుతుంది అని గూడు పెట్టుకుంటున్నా రైతులు సకాలంలో హమాలీలకు వాళ్ళ కూలి డబ్బులు గనక చెల్లించి ఉంటే ఇంత మంది రైతుల ధాన్యం తడిసి ముద్ద అయ్యేది కాదని దీని బాధ్యత ప్రభుత్వమే తీసుకునే బాధ్యత రైతులను ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్న రైతులు వరి ధాన్యం తడిసి ముద్దయినందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బాధిత రైతుల డిమాండ్ తదితర బాధిత రైతులు పాల్గొన్నారు.



## పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి


**... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి**




మహబూబాబాద్ / నేటి శుభోదయ : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో శుక్రవారం ఐదవ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి సమాజాన్ని వెలిగించండి అని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని సంపాదించాలని మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో , గ్రంథాలయ పాఠకులకు కావలసిన వసతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని పాఠకులు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు, సమాజ అభివృద్ధి కి విద్య ఎంతో ముఖ్యమని ప్రతి విద్యార్థి ఉన్నంత లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, సీనియర్ పాఠకుడు టీవీ రామనర్సయ్య, డిఎస్ఓ అప్పారావు , ఏ సి జి, మందుల శ్రీరాములు, ఏ ఎస్ సి సంతోష్, ముక్క లక్ష్మణరావు, నరసింగ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ గ్రంథపాలకులు, జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్ ,భూలక్ష్మి, యాదమ్మ బాబా , పుస్తక ప్రియులు , పాఠకులు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉదయనిధి స్టాలిన్‌పై ఫిర్యాదు

**మత భావాలు దెబ్బతిన్నాయిఅన్న.డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ మే 15 నేటి శుభోదయ:వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సనాతన ధర్మాన్ని అవమానించే వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ ఉదయనిధి స్టాలిన్‌పై ఫిర్యాదు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధంగా ఫిర్యాదులు ఇవ్వాలని సనాతన ధర్మ అనుచరులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మంపై చేసినట్లు ప్రచారం జరుగుతున్న వ్యాఖ్యలు కోట్లాది మంది విశ్వాసుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు. ప్రజా వేదికలు, వార్తా మాధ్యమాలు మరియు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న ప్రకారం సనాతన ధర్మాన్ని నిర్మూలించాలనే వ్యాఖ్యలు చేయడంతో పాటు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులతో పోల్చినట్లు పేర్కొన్నారు.సనాతన ధర్మం భారతదేశంలో కోట్లాది మంది అనుసరించే ప్రాచీన ఆధ్యాత్మిక సంప్రదాయం అని తెలిపారు. ఈ వ్యాఖ్యలు మతపరమైన మనోభావాలను కించపరచడమే కాకుండా సమాజంలో విభేదాలను పెంచే అవకాశం ఉందని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు మత సామరస్యాన్ని భంగపరచడం, వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచడం, మత విశ్వాసాలను అవమానించడం మరియు సామాజిక అశాంతికి దారితీయవచ్చని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే హక్కు ఉందని గుర్తు చేశారు. కాబట్టి ఈ అంశంపై తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ ఫిర్యాదు కార్యక్రమంలో సుధాకర్ ఆచారి, రాములు, లక్ష్మణ్, మోహన్ రెడ్డి, మాదవి, రాఘవేందర్, ప్రవీణ్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,( నేటి శుభోదయ ),జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ అధికారి డా ప్రతాప్ సమక్షంలో ఈ రోజు జిల్లా డి యం ఎచ్ ఓ కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం నిర్వహించబడింది. సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు దారితీసిన కారణాలపై విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలను నివారించేందుకు అవసరమైన చర్యలపై వైద్య అధికారులకు సూచనలు అందజేయబడినవి.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాతృ శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే గర్భిణీలు బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు నిరంతర ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు వైద్య సేవలపై అవగాహన కల్పించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సి హెచ్ ఓ నాగభూషణం ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ డోర్ నంబరింగ్ వ్యవస్థపై ప్రత్యేక శిక్షణ



విజయవాడ, మే 15 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పరిపాలన శాఖ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న "క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ డోర్ నంబరింగ్ వ్యవస్థ" అమలుకు సంబంధించి విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలు లో నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో వార్డు ప్లానింగ్ ు రెగ్యులేషన్ సెక్రటరీలు, వార్డు అమినిటీస్ సెక్రటరీలు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, సంబంధిత అధికారులకు సిడిఎంఈ నుంచి వచ్చిన ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. నగరంలోని ప్రతి ఆస్తికి సాంకేతిక ఆధారిత డిజిటల్ గుర్తింపును కల్పించడం ద్వారా ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన పౌర సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో క్యూఆర్ కోడ్ ఆధారిత డోర్ నంబరింగ్ విధానం అమలు తీరు, యూఎల్బీ సరిహద్దుల నిర్ధారణ, రోడ్ల మ్యాపింగ్, ప్రతి ఆస్తి వివరాల సేకరణ, ప్రాపర్టీ పార్సెల్ మ్యాపింగ్, ఈఆర్‌పీ డేటా సమన్వయం, ఖచ్చితమైన భౌగోళిక గుర్తింపుల నమోదు తదితర అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఆస్తికి ప్రత్యేక క్యూఆర్ కోడ్ జెనరేషన్, డిజిటల్ డేటా సమగ్రత, భవిష్యత్ పట్టణ ప్రణాళికలో ఈ సమాచార వినియోగం వంటి అంశాలపై కూడా అధికారులకు మార్గదర్శకాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన గడువులోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పరిపాలనలో సాంకేతిక వినియోగాన్ని మరింత విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఈ డిజిటల్ డోర్ నంబరింగ్ వ్యవస్థ కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి సర్కిల్ నుండి 5 సెక్రటరీలకు శిక్షణ ఇచ్చారు. ఇప్పుడు శిక్షణ తీసుకున్న సెక్రెటరీలు సర్కిల్ పరిధిలో మిగతా సెక్రటరీలకు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, తద్వారా ప్రతి ప్లానింగ్, అడ్మిన్, ఎమినిటీ సెక్రటరీ డిజిటల్ క్యూ ఆర్ కోడ్ ద్వారా డిజిటల్ డోర్ నంబరింగ్ ప్రక్రియ పూర్తి చేసేరా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జీ. సృజన, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ కమిషనర్లు, ప్లానింగ్, ఏమినిటీస్, అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## దీన్ని పేపర్ భాషలోకి మారిస్తే ఇలా ఉంటుంది

**తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్రికెట్ టోర్నీ ప్రారంభం**



యాడికి మే 15 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు పాఠశాల మైదానంలో జరిగే ఈ ప్రారంభ కార్యక్రమానికి కూటమి కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. అదే వేదికపై అష్మిత్ రెడ్డి జన్మదిన వేడుకలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున కూటమి నాయకులు , కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు.

## బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బాపట్ల టౌన్ సిఐ రాంబాబు గారి ఆధ్వర్యంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్ పల్లె నిద్ర కార్యక్రమాన్ని బాపట్ల డ్రైవర్స్ కాలనీ నందు నిర్వహించారు




బాపట్ల నేటి శుభోదయమే 15:ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితాలు మారుతాయని, ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలను చదివించి సమాజంలో మంచి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. విద్యతోనే మన జీవితాలు, మన సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.అలాగే, ఫోక్సో కేసులు (బాలలపై జరిగే దౌర్జన్యాలు) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు పనికి వెళ్లే సమయంలో చిన్న పిల్లల్ని పెద్దవారికి అప్పగించాలని సూచించారు. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి వ్యక్తులకి ఓటీపీలు ,బ్యాంకు వివరాలు, ఆధార్ నెంబర్లు తెలియజేయరాదని హెచ్చరించారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నెంబర్ కి కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని, అలాగే శక్తి యాప్ ద్వారా మహిళల అత్యవసర పరిస్థితుల్లో రక్షణ పొందవచ్చని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు వినియోగించే లేదా అమ్మే వ్యక్తుల గురించి 1972 నెంబర్ కి సమాచారం ఇవ్వమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ కుమారుల కోడలు లేదా కుటుంబ సభ్యులుచే వేధింపులకు గురైనప్పుడు వెంటనే పోలీసుల సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్ వారి బృందం పాల్గొన్నారు.

## మే 26నే కేరళకు రుతుపవనాలు !



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా భానుడి భగభగలకు, తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండి)చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే దేశాన్ని పలకరించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. మే 26వ తేదీన రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1వ తేదీన రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. అయితే ఈసారి అంతకంటే ముందే, అంటే మే 26నే ఇవి రానున్నట్లు వాతావరణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ అంచనాకు నాలుగు రోజులు ముందు లేదా వెనుక (మే 22 నుంచి మే 30 మధ్య) రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. కేరళలో ప్రవేశించిన అనంతరం ఇవి క్రమంగా ఉత్తరం వైపుగా కదులుతూ దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. దీంతో దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల (వర్షాకాలం) సీజన్ ప్రారంభమౌతుంది. గతేడాది మే 24న రుతుపవనాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే.

## వచ్చే ఏడాది నుండి ఆన్ లైన్ లో నీట్ పరీక్ష



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది నుండి నీట్-యుజి పరీక్షను పూర్తిగా ఆన్ లైన్ లో (కంప్యూటర్ ఆధారితంగా) నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. నీట్-యుజి ప్రశ్నా ప్రతాల లీకేజీకి ప్రధాన కారణం ఓఎంఆర్ షీట్స్ ( ఆప్టికల్ మార్క్డ్ రికగ్నిషన్ ) అని చెప్పుకొచ్చారు. నీట్ పరీక్షపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఓఎంఆర్ షీట్స్ కారణంగానే లీకేజీ జరుగుతోందని, పారదర్శకతను నిర్ధారించడానికి, వచ్చే ఏడాది నుండి నీట్-యుజీ పరీక్షను ఆన్ లైన్ లో నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థుల కష్టాన్ని ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. అలాగే నీట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్ టి ఎ) జూన్ 21న నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన అవకతవకలపై సిబిఐ సమగ్ర విచారణ జరుపుతుందని అన్నారు. ఇటువంటి అవకతవకలు మరోసారి జరగనివ్వమని, విద్యార్థులు చెల్లించిన ఫీజులను వాపసు ఇస్తామని అన్నారు. మరోసారి పరీక్ష రాసే విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన పరీక్ష కేంద్రాన్ని ఎంచుకునేందుకు కూడా ఎన్ టిఎ అనుమతిస్తుందని అన్నారు. అయితే ఎన్ టి ఎను రద్దు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## అదానీ విడుదల కోసమే ప్రధాని అమెరికాతో వాణిజ్య ఒప్పందం



న్యూఢిల్లీ : బిలీయనీర్ వ్యాపారవేత్త అదానీ విడుదల కోసం బేరం కుదుర్చుకునేందుకే ప్రధాని మోడీ అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేశారని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం విమర్శించారు. అదానీ లంచాన్ని దాచిపెట్టారని ఆరోపిస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని పరిష్కరించుకోవడానికి అమెరికా అంగీకరించిందన్న వార్తలు వెలువడిన అనంతరం రాజీపడిన ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోలేదు.. కానీ అదానీ కోసం బేరసారాలు సాగించారు అని రాహుల్ ఎక్స్ లో విమర్శించారు. భారతదేశంలోని తన కంపెనీ భారీ సౌరప్రాజెక్టును లంచం ఇచ్చి దక్కించుకునేందుకు పెట్టుబడి దారులను మోసం చేశారనే ఆరోపణలపై అదానీకి వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని పరిష్కరించుకునేందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించిందని గురువారం ప్రచురించిన కోర్టు పత్రాల ప్రకారం తెలిసింది. ఈ నివేదికపై కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ స్పందించారు. అమెరికా చేసిన దోపిడీకి, పూర్తిగా ఏకపక్ష భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి ప్రదాని ఎందుకు అంగీకరించారో ఇప్పుడు స్పష్టమైందని అన్నారు. జాతీయ ప్రయోజనాల కోసం కాకుండా, అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపుల మేరకు ప్రధాని 2025 మే 10న ఆపరేషన్ సింధూర్ ను ఎందుకు ఆకస్మికంగా నిలిపివేశారో కూడా స్పష్టమౌతుంది. మోదానిపై ఉన్న అవినీతి ఆరోపణలన్నింటికీ ట్రంప్ ప్రభుత్వం ఉపసంహరించుకోబోతుందని సమాచారం అని ఎక్స్ లో పేర్కొన్నారు. ప్రధాని ఇంకెంతగా రాజీపడతారని ప్రశ్నించారు. 2024 చివరలో దాఖలు చేసిన వ్యాజ్యంలో, అదానీ గ్రూప్ చైర్మన్ అదానీ, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో డైరెక్టర్ గా ఉన్న అతని మేనల్లుడు సాగర్ అదానీ, 2020-2024 మధ్య కాలంలో, 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆర్జించే అవకాశం ఉన్న నిబంధనలతో లాభదాయకమైన సౌర విద్యుత్ సరఫరా కాంట్రాక్టులను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు చెల్లించేందుకు అంగీకరించారని సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజ్ కమిషన్ ఆరోపించింది. లంచాన్ని కప్పిపుచ్చి తప్పుడు, తప్పుదారి పట్టించే ప్రకటనల ఆధారంగా, అదానీ గ్రూప్ అమెరికా సంస్థలతో సహా పలు సంస్థల నుండి 2 బిలియన్ డాలర్ల రుణాలు, బాండ్లను సమీకరించిందని వ్యాజ్యంలో పేర్కొంది.ు

## భోజ్ శాల కట్టడం ఆలయ సముదాయం



భోపాల్ : థార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్ శాల/కమల్ మౌలా మసీదు కట్టడం ఆలయ సముదాయంగా మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రకటించింది. భోజ్ శాల ప్రాంగణంలో ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించిన 2003 నాటి ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) ఉత్తర్వును కూడా రద్దు చేసింది. మసీదు నిర్మాణం కోసం జిల్లాలో ప్రత్యేక భూమిని కేటాయించేందుకు ముస్లిం కమ్యూనిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించింది. భోజ్ శాలలో సంస్కృత బోధనా కేంద్రం, సరస్వతి దేవీ ఆలయం ఉన్నట్లు గుర్తించామని కోర్టు పేర్కొంది. ఆలయం నిర్వహణ కోసం కేంద్రం ఎఎస్ఐ సూచనలు తీసుకోవాలని తెలిపింది. థార్ జిల్లాలో ఎఎస్ఐ సంరక్షణలో ఉన్న కట్టడంపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. హిందువులు ఈ కట్టడాన్ని సరస్వతి దేవీ ఆలయంగా పేర్కొనగా, ముస్లిం వర్గం కమల్ మౌలా మసీదుగా పిలుస్తుండగా, జైనులు మధ్యయుగపు జైన దేవాలయంగా, గురుకులంగా వాదిస్తున్నారు. భోజ్ శాల కట్టడంపై వివాదం చెలరేగిన తర్వాత, 2003 ఏప్రిల్ 7న హిందువులు ప్రతి మంగళవారం పూజలు చేసుకునేందుకు, ముస్లింలు ప్రతి శుక్రవారం నమాజ్ చేసుకునేందుకు ఎఎస్ఐ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆ సముదాయంలో పూజలు చేసుకునే ప్రత్యేక హక్కులు తమకే కావాలని కోరుతూ ఈ ఉత్తర్వును హిందూ వర్గం హైకోర్టులో సవాలు చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 6న ఈ కేసుకు సంబంధించిన ఐదు పిటిషన్లు, ఒక రిట్ అప్పీల్ పై విచారణలను ప్రారంభించిన జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థిలతో కూడిన ఇండోర్ ధర్మాసనం మే 12న తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కట్టడాన్ని ఆలయంగా పేర్కొంటూ నేడు తీర్పు వెల్లడించింది.

# రాత్రిళ్లు... ఉక్కపోతే!

- హైదరాబాద్, బెంగళూరు సహా దాదాపుగా అన్ని మహానగరాలు, పట్టణాల్లో ఇదే సమస్య
- పగటి అధిక ఉష్ణోగ్రతల వేడి రాత్రికి చల్లబడక జనం ఉక్కిరి బిక్కిరి
- ఇళ్లలో తరచుగా రాత్రి సమయాల్లోనూ 32 నుంచి 36 డిగ్రీల మధ్య కొనసాగుతున్న ఉష్ణోగ్రతలు
- 2025 అక్టోబర్ నుంచి 2026 ఏప్రిల్ వరకు భారత్‌లో నిర్వహించిన క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయనంలో వెల్లడి

రాత్రి సమయాల్లోనూ ఉక్కపోత, వేడి వాతావరణంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మండువేసవిలో సూర్యాస్తమయం తర్వాత చాలా సేపటి వరకు పడకగదులు ఉక్కపోతగానే ఉంటున్నాయి. దీంతో నిద్రకు అంతరాయం కలగడం, చిరాకు పెరగడం వంటి వాటితో మరుసటి రోజు పని, కార్యకలాపాల నిర్వహణలో ఉత్సాహం, చురుకుదనం కోల్పోయి ఉత్పాదకత కూడా ప్రభావితమవుతోంది. హైదరాబాద్, బెంగళూరు సహా దాదాపుగా అన్ని మహానగరాలు, పట్టణాల్లో ఇదే సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఈ పరిస్థితుల్లో ఇళ్లలో రాత్రిపూట వేడిమి ఒక తీవ్రమైన సంక్షోభంగా మారుతోంది. సూర్యాస్తమయం తర్వాత ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గకపోవడం వల్ల, పగటిపూట వేడి నుంచి భౌతికంగా కోలుకోవడానికి వీలులేకుండా ఒక 'ఉష్ణ లోటు' ఏర్పడుతోంది. 2026 వివిధ అధ్యయనాలు, నివేదికల ప్రకారం చూస్తే...2026 మే నాటికి భారత్‌లో పగటి కంటే రాత్రుళ్లే వేగంగా వేడెక్కుతున్నాయని, 76% జనాభా తీవ్రమైన, మిశ్రమ వడగాలుల బారిన పడే అధిక ప్రమాదంలో ఉన్నారని వెల్లడైంది.



### ఇదీ అధ్యయనం...

2025 అక్టోబర్ నుంచి 2026 ఏప్రిల్ మధ్య ఏడు నెలల హై--రిజల్యూషన్ సెన్సార్ డేటా ఆధారంగా క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ నిర్వహించిన అధ్యయనం పెరుగుతున్న వాతావరణ ముప్పును సూచిస్తోంది. ఉదయం నుంచి కాంక్రీట్ గోడలు, నేలలు నిల్వ ఉంచుకున్న ఎండ వేడిమి విడుదల కావడం వల్ల, రాత్రి 8, 9 గంటల ప్రాంతంలో ఉష్ణోగ్రతలు దాదాపు 34.7ని సెంటిగ్రేడ్‌ల గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. తెల్లవారుజామున కూడా, ఉష్ణోగ్రతలు 33.8ని నుంచి 34ని సెంటిగ్రేడ్‌ల మధ్యే ఉండటంతో ఇళ్లల్లోని వారికి పెద్దగా ఉపశమనం లభించడం లేదు. ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్‌లో ప్రచురితమైన ఈ పరిశోధనలో వడగాలుల సమయంలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరగడానికి, మరణాల రేటు పెరగడానికి మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని వెల్లడైంది. నిద్రపై జరిపిన అధ్యయనాలు ఇంకా సూచించేదేమిటంటే, ఇళ్లలో 26--28 నిసెంటిగ్రేడ్‌ల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నిద్ర నాణ్యతను గణనీయంగా దెబ్బతీస్తాయి, అయితే 30ని సెంటిగ్రేడ్‌ల మించిన ఉష్ణోగ్రతలు దీర్ఘకాలిక అసౌకర్యానికి క్రమంగా పెరిగే శారీరక ఒత్తిడికి దోహదం చేస్తాయి. తాజాగా ఇండియా హీట్ సమ్మిట్--2026 సందర్భంగా ఈ నివేదికను విడుదల చేశారు.

### పట్టణ ప్రణాళికలు.. పర్యావరణహితంగా లేకే సమస్యలు

మనదేశంలో నగరీకరణ అత్యంత వేగంగా వ్యాపిస్తుండడంతో, నగరాలు, పట్టణాలు 'కాంక్రీట్ జంగిళ్లు'గా మారాయి. హైదరాబాద్, బెంగళూరు ఇతర నగరాల్లో పట్టణ ప్రణాళికలు, పర్యావరణహితంగా లేకనే సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఇప్పటివరకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేవి కూడా నగరీకరణపై ప్రణాళికాబద్ధమైన ప్లానింగ్ విషయంలో ఎలాంటి నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేదు. అర్బనైజేషన్‌కు సంబంధించి ఒక బ్లూప్రింట్, కచి?చతమైన ప్లానింగ్, దీర్ఘకాలిక నగర సుస్థిరాభివృద్ధి, ప్రకృతి, పర్యావరణ అనుకూల 'డిజైన్ విత్ నేచర్'వంటివి, గాలి వీచే దిశ, వర్షపాతం, బహిరంగ, ఖాళీస్థలాలు, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా క్రీడామైదానాలు, పార్కులు, స్కూళ్లు వంటి వాటిని అంతర్భాగం చేసి 'లేయర్డ్ ప్లానింగ్'చేయాల్సి ఉండగా అది జరగలేదు.

### అధ్యయనం ముఖ్యాంశాలు...

గత దశాబ్ద కాలంలో ఇండో--గంగా మైదానంలో తేమ స్థాయిలు 10% పెరిగాయి

దీనివల్ల ఉష్ణోగ్రత 3--5ని సెంటిగ్రేడ్లు అధికంగా ఉన్నట్టు అనిపిస్తుంది

రాత్రిపూట సహజంగా చల్లబడే ప్రక్రియను అణచివేస్తుంది

అధిక ఉష్ణోగ్రతల కారణంగా వేసవిలో దాదాపు 49% మంది ప్రజలు నిద్రపోవడానికి ఇబ్బంది పడుతున్నారు

రాత్రులు వెచ్చగా ఉన్నప్పుడు, మానవ శరీరం చల్లబడలేదు, దీనివల్ల శరీరంలో వేడి భారం పెరిగి పక్షవాతం, గుండె, మూత్రపిండాల సమస్యల ప్రమాదం పెరుగుతుంది

# కేరళ కిరీటం సతీశన్‌కు...



పదేళ్ల సుదీర్ఘకాలం తర్వాత కేరళ ప్రజలు మెచ్చి చరిత్రాత్మక విజయాన్ని కట్టబెడితే ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేసుకోవటానికి కాంగ్రెస్ పదిరోజుల సుదీర్ఘ సమయం తీసుకుంది. ఎట్టకేలకు వడస్సేరి దామోదరన్ సతీశన్‌కు ఆ పదవి కట్టబెట్టాలని గురు వారం నిర్ణయించింది. ఈ కాంగ్రెస్ మార్కు కథ అన్నిచోట్లా ఉండేదే. కాకపోతే ఆ పార్టీకి మెజారిటీ లభించే రాష్ట్రాలు కుంచించుకుపోతుండటంవల్ల ఇటీవలి కాలంలో ఆ సంగతి ఎవరికీ పెద్దగా తెలియకుండాపోయింది. కేరళలో సతీశన్‌తోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీనియర్ నేత రమేష్ చెన్నితల కూడా సీఎం రేసులో ఉన్నారు. వారి మధ్య తీవ్ర పోటీ ఉంది. అంతేకాదు... కేరళలో వారి ఇళ్ల దగ్గర గత పది రోజులుగా సాగుతున్న హడావుడికి అంతూ పొంతూ లేదు. ఏ క్షణంలోనైనా తమ నాయకుణ్ణి అధిష్టానం ఎంపిక చేస్తుందని ఆ నాయకుల్ని సమర్థిస్తున్న పార్టీ కార్య కర్తలు రాత్రింబగళ్లు ఆశగా ఎదురుచూశారు. బెదిరింపులు, ఆగ్రహ ప్రకటనలు సరేసరి. అందుకే ఎంపికలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. అంతిమ నిర్ణయం అధిష్టానానిదేనని చెప్పడం, శాసనసభాపక్షం తీర్మానం ఆమోదించటం రివాజు. అయితే మెజారిటీ సభ్యుల మనోభావాల్ని పరిగణనలోకి తీసుకోవాలన్న మెలిక ఎప్పుడూ ఉంటుంది. మొత్తం 140 స్థానాలున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 63 స్థానాలు లభించగా, ఆ పార్టీ ఆధ్వర్యంలోని యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్(యూడీఎఫ్) కూటమికి మొత్తంగా 102 వచ్చాయి. ఇలా భారీ స్థాయిలో జనం ఆమోదముద్ర ఉన్నా, కూటమి పక్షాలు ఆ అంశాన్ని త్వరగా పూర్తిచేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నా పార్టీ అధిష్టానం అడుగు ముందుకేయలేక పోయిందంటే సమస్య ఎంత జటిలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. ఏఐసీసీ నాయకుడిగా తనకున్న పలుకుబడితో అధికశాతం మందికి కేసీ వేణుగోపాల్ టిక్కెట్లు ఇప్పించుకోగలిగారు. అందుకే ఎన్నికైన 63 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ఏఐసీసీ పరిశీలకులు విడివిడిగా భేటీ అయినప్పుడు 47 మంది ఆయన వైపే మొగ్గారు. ఎమ్మెల్యే కాకపోయినా ఇంతమంది ఆయన వెనకుండటం చిన్న విషయం కాదు. అయితే మిత్ర పక్షాలు, ముఖ్యంగా ఐయూఎంఎల్ మరో నాయకుడు వీడీ సతీశన్‌కు ఇవ్వాలని సూచించాయి. మొన్నటివరకూ విపక్ష నేతగా ఉండటంవల్ల ఆ పార్టీలతో ఏర్పడిన సాన్నిహిత్యం సతీశన్‌కు పనికొచ్చినట్టుంది. రమేష్ చెన్నితలకు మద్దతు పలికినవారి సంఖ్య స్వల్పం. ఎన్నికలొస్తే ఓటమిపాలవుతామన్న బెరుకుకన్నా, గెలిస్తే ఎవరిని ఎలా ఒప్పించాలన్న చింత పార్టీ అధినాయకత్వానికి అధికం. ఇందుకు తనను తానే నిందించుకోవాలి. రాష్ట్రాల్లో పార్టీ ఎదుగుదలకు విశేషంగా కృషిచేస్తూ, ప్రజానీకంలో పట్టు సాధించిన వారంటే నాయకత్వానికి భయం. అందుకే వారికి సమాంతరంగా మరొకరిని ప్రోత్సహించటం అలవాటు. గతంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల ముఠా కక్షలు ముదిరి పార్టీ చీలికదాకా పోయింది. కాంగ్రెస్‌లో ఎప్పటికీ తనకు భవిష్యత్తు ఉండబోదన్న నిర్వేదంతో ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వంటి వారు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. నిజానికి కేరళ విషయంలో జరిగినంత జాప్యం గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి చోట్ల లేదు. ఆ రాష్ట్రాల్లో కూడా సీఎం కుర్చీ కోసం నాయకులు నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌లో ముఠా తగాదాలు బయటికొచ్చాయి. అయితే పార్టీలోని యువతరం ఎక్కువగా సతీశన్‌వైపే మొగ్గింది. కొందరు మహిళా కార్యకర్తలను లైంగికంగా వేధించిన నేతలపై చర్య తీసుకోవటంలో సతీశన్ వెనకాడకపోవటం, ఫలానా కులంవారూ, మతంవారూ దూరమవుతారని ఎందరుచెప్పినా వినకపోవడం యువతను ఆకర్షించింది. మంత్రిగా అనుభవం లేకున్నా నిజాయితీ, మంచి చదువరి కావటం, మేధోపరమైన అంశాలు చర్చించటంవంటివి సతీశన్‌కున్న అదనపు అర్హతలు. యూడీఎఫ్‌కు వందకుమించి స్థానాలు రాకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న సవాలు కూటమికి ఉత్సాహాన్నిచ్చింది. కాంగ్రెస్‌లో నాయకత్వం దక్కితే సరిపోదు. దాన్ని నిలబెట్టుకోవటానికి భిన్న వర్గాలను ప్రసన్నం చేసుకోవాలి. వారి ఆకాంక్షలు తీర్చాలి. ఆ విషయంలో సతీశన్ ఏ మేరకు విజయం సాధిస్తారన్నది ముమ్ముందు తెలుస్తుంది.

# మత్స్య సంక్షోభం

ఐసిఏఆర్-సిఎంఎఫ్ఆర్ఐ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని సముద్ర మత్స్యరంగం తీవ్ర సంక్షోభం దిశగా ప్రయాణిస్తోంది. ఈ నివేదిక ప్రకారం 2025లో రాష్ట్రంలో సముద్ర చేపల ఉత్పత్తి 1.52 లక్షల టన్నులు మాత్రమే! ఇది 2024తో పోలిస్తే 13 శాతం, 2023తో పోలిస్తే 20 శాతం తగ్గుదల. 2022లో సుమారు 2.16 లక్షల టన్నుల వద్ద ఉన్న ఉత్పత్తి మూడేళ్లలోనే దాదాపు మూడో వంతు క్షీణించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కాకినాడ, విశాఖపట్నం వంటి హార్బర్లు చేపల వేటలో ఇప్పటికీ కీలకంగా ఉన్నప్పటికీ ఇక్కడ కూడా ఉత్పత్తి తగ్గుతోంది. ఈ నివేదిక ప్రకారం ఈ రెండు జిల్లాలలోనూ మోటరైజ్డ్ పడవల వేట 35 శాతం పడిపోయింది. ఆగస్టు -- అక్టోబర్ మధ్య ఐదు వారాలకు పైగా సముద్రంలోకి వెళ్లలేకపోయామని స్థానిక మత్స్యకారులు చెబుతుండగా, మరోవైపు భారీ మెకనైజ్డ్ బోట్లు, మల్టీ డే ట్రాలర్లతో డీప్ సీ ఫిషింగ్ అడ్డు, అదుపు లేకుండా సాగుతోంది. దీంతో చిన్న మత్స్యకారుల జీవనం కుదేలవుతోంది. అదే సమయంలో సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 2024లో నమోదైన 404 సముద్ర జీవజాతులు 2025లో 371కు పడిపోయినట్లు నివేదిక పేర్కొంది. ఇండియన్ మాకరెల్ వంటి ప్రధాన చేపల మార్కెట్ లభ్యత (ల్యాండింగ్స్) కొన్ని సంవత్సరాలలోనే 32 వేల టన్నుల నుంచి 9 వేల టన్నులకు పడిపోయిందని నివేదికలో పేర్కొన్నారు. రిబ్బన్ ఫిష్ లభ్యత కూడా తగ్గుతోంది. శ్రీకాకుళం-విజయనగరం ప్రాంతంలో ఉత్పత్తి గణనీయంగా తగ్గుతోందని, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో వేట దినాలు తగ్గడంతో పాటు, కొన్ని రకాల చేపలు దొరకడం లేదని నివేదిక తెలపడం గమనార్హం. ఈ పరిణామాలను సముద్ర పర్యావరణ వ్యవస్థలో వస్తున్న మార్పులకు సంబంధించిన స్పష్టమైన హెచ్చరికగా భావించాలి. ఈ సంక్షోభాన్ని కేవలం తుఫానులు, వాతావరణ మార్పులతో మాత్రమే పరిమితం చేయలేం. తీర ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామికీకరణ, పోర్టులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఆక్వా పరిశ్రమలు, రసాయన కాలుష్యం, సముద్ర తీరాల ఆక్రమణ, మడ అడవుల విధ్వంసం ఇవన్నీ కలిసి తీర ప్రాంత పర్యావరణాన్ని, సముద్ర జీవవ్యవస్థను కుదేలు చేస్తున్నాయి. పోర్టుల కోసం జరిగే డ్రెడ్జింగ్ వల్ల చేపల గుడ్ల పెంపక ప్రాంతాలు నాశనమవుతున్నాయి. రసాయన పరిశ్రమలు, థర్మల్ ప్లాంట్ల నుంచి విడుదలయ్యే వేడి నీరు సముద్ర ఉష్ణోగ్రతలను పెంచి చేపల వలసలను మార్చేస్తోంది. ఆక్వా పరిశ్రమల రసాయన వ్యర్థాలు, యాంటీబయోటిక్స్ సముద్ర జలాల్లో కలవడం వల్ల తీర ప్రాంత జీవ వైవిధ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. ఇటీవల ఆలివ్‌రిడ్లే తాబేళ్ల పరిరక్షణ ఒక సవాల్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా తెరమీదకు వచ్చి రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాల ప్రతిపాదన కొత్త ప్రమాదాన్ని తీసుకువచ్చింది. ఛ



తీరంలో ఇల్మెనైట్, మోనజైట్ వంటి ఖనిజాల తవ్వకాలు ప్రారంభమైతే తీరప్రాంత ఇసుక సహజ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అదే జరిగితే తీర ప్రాంతం వేగంగా క్షీణిస్తుందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. మోనజైట్‌లో ఉండే థోరియం కారణంగా రేడియేషన్ ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందన్న ఆందోళనను పర్యావరణవేత్తలు వ్యక్తం చేస్తున్నారు. సముద్ర తీరాన్ని కేవలం కాసులు కురిపించే ప్రాంతంగా చూడటం సరికాదు. నిజానికి అది కోట్లాది మంది తీరప్రాంత ప్రజల జీవనాధారం, ఆహార భద్రతకు మూలం, ప్రకృతి సమతుల్యతకు అత్యంత కీలకమైన జీవవ్యవస్థ. కానీ బ్లూ ఎకానమీ' పోర్ట్ ఆధారిత వృద్ధి' 'రేర్ ఎర్త్ మినరల్స్' పేర్లతో చేపడుతున్న ప్రాజెక్టులు చివరకు కార్పొరేట్ల ఖజానాలను పెంచడానికే పరిమితమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అదాని ప్రదేశ్‌గా మారిందన్న విమర్శలు ఉన్నాయి. మత్స్యకారుల జీవన భద్రత, సముద్ర పర్యావరణ పరిరక్షణ, తీర జీవవైవిధ్య సంరక్షణను విస్మరించి వాణిజ్య ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తే మరిన్ని తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కోవాలి. ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూనే పర్యావరణ హిత విధానాలను అమలు చేయాలి. సముద్రాన్ని కాపాడటం అంటే కేవలం ప్రకృతిని కాదు. మత్స్యకారుల భవిష్యత్తును, తీర ప్రజల అస్తిత్వాన్ని, సమాజ ఆహార భద్రతను కాపాడటమే అన్న విషయాన్ని పాలకులు గుర్తించాల్సిన సమయం వచ్చింది.


# ప్రభాస్ సినిమాల్లో స్పిరిట్ లెక్క వేరంతే..!




రెబల్ స్టార్ ప్రభాస్ లైన్ లో ఉన్న సినిమాలు ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. నెక్స్ట్ సంక్రాంతికి రాజా సాబ్ సినిమాతో రాబోతున్న ప్రభాస్ అదే ఏడాది ఫౌజీ సినిమాతో కూడా సర్ ప్రైజ్ చేయనున్నాడు. హను రాఘవపూడి ఫౌజీ సినిమాను మరో అద్భుతమైన కథతో వస్తున్నారని తెలుస్తుంది. సినిమాలో ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తుండగా ప్రభాస్, ఇమాన్వి లవ్ స్టోరీ ఆడియన్స్ కి ట్రీట్ టు వాచ్ అనేలా ఉంటుందట. అంతేకాదు సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా వార్ సీక్వెన్స్ ని తలపించేలా నెక్స్ట్ లెవెల్ ఉంటాయని టాక్. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ప్రభాస్.. ఐతే ఈ సినిమా తర్వాత సందీప్ వంగాతో స్పిరిట్ చేస్తున్నాడు ప్రభాస్. ఈ సినిమాను కూడా సందీప్ తన మార్క్ యాక్షన్ ఎంటర్టైనర్ విత్ ఫుల్ ఆఫ్ ఎమోషన్ యాంగిల్ లో ప్లాన్ చేస్తున్నాడు. సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తున్నాడు. ఐతే ప్రభాస్ క్యూలో ఉన్న అన్ని సినిమాల్లో రెబల్ ఫ్యాన్స్ కి సూపర్ ఎగ్జైటెడ్ గా అనిపించే సినిమా ఏదైనా ఉంది అంటే అది సందీప్ వంగా చేస్తున్న స్పిరిట్ మాత్రమే. ఎందుకంటే సందీప్ వంగ సినిమాల మీద ఉన్న కాన్ఫిడెన్స్ అలాంటిది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ ఈ సినిమాలతో సందీప్ వంగ అంటే ఏంటో ప్రూవ్ చేసుకున్నాడు. విజయ్ దేవరకొండ ని అర్జున్ రెడ్డిగా చూపించినప్పుడే డైరెక్టర్ సత్తా ఏంటో ప్రూవ్ అయ్యింది. ఇక యానిమల్ తో బాలీవుడ్ ని సైతం షేక్ ఆడించాడు సందీప్. అలాంటి డైరెక్టర్ కి బాహుబలి ప్రభాస్ దొరకడం అంటే అది సామాన్యమైన విషయం కాదు. అందుకే సందీప్ వంగ స్పిరిట్ లో ప్రభాస్ ఎలా ఉంటాడు.. ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడు అన్న దాని మీద దృష్టి పెట్టారు. రాజా సాబ్, ఫౌజీ నెక్స్ట్ ఇయర్ ఫ్యాన్స్ కి ట్రీట్.. ప్రభాస్ సందీప్ వంగ ఆల్రెడీ తమ డ్యూటీ ఎక్కేశారు. ఈమధ్యనే సెట్స్ మీదకు వెళ్లిన స్పిరిట్ నుంచి ఒక లీక్ వీడియో కూడా వైరల్ అయ్యింది. సినిమాను ఎట్టి పరిస్థితుల్లో 2027 రిలీజ్ చేసేలా సందీప్ ప్లానింగ్ ఉందట. సో రాజా సాబ్, ఫౌజీ నెక్స్ట్ ఇయర్ ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తే 2027 లో రెబల్ ఫ్యాన్స్ కి స్పిరిట్ హంగామా ఉండబోతుంది. అసలే స్పిరిట్ సౌండ్ అనౌన్స్ మెంట్ తో ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ అనే ట్యాగ్ వేశాడు. మరి ఆ ట్యాగ్ కి న్యాయం చేసేలా సినిమా ఉంటే మాత్రం రికార్డుల లెక్క నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పొచ్చు. ఇవే కాదు సలార్ 2, కల్కి 2 సినిమాలు కూడా ప్రభాస్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ సినిమాలు పూర్తి చేసిన తర్వాతే ప్రభాస్ కొత్త సినిమా సైన్ చేసే ఛాన్స్ లు ఉన్నాయి.




# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!







టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. జీక్యూ పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫోటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫోటోలు చూసిన అభిమానులు "ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె 'బంగారం' అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన 'రక్త బ్రహ్మాండ'లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. "ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం" అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్టు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# రూటు మార్చిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా....






తమన్నా భాటియా. ముందు చిన్న హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మిల్కీ బ్యూటీ చాలా తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోలందరి సరసన జత కట్టి స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. అయితే గత కొన్నాళ్లుగా తమన్నా బాలీవుడ్ లో బాగా బిజీ అయిపోయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ బిగ్ బడ్జెట్ సినిమాల్లో ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ అలరిస్తున్నారు తమన్నా. బాలీవుడ్ బయోపిక్ లో తమన్నా గత కొన్నాళు ్లగా తమన్నాను ఎక్కువగా ఐటెం సాంగ్స్ లోనే ఆడియన్స్ చూస్తూ వచ్చారు. అలాంటి తమన్నా ఇప్పుడు తన రూట్ ను మార్చి ఓ బాలీవుడ్ బయోపిక్ లో కీలక పాత్ర చేస్తున్నారు. లెజండరీ డైరెక్టర్ వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా బాలీవుడ్ లో ఓ సినిమా తెరకెక్కుతుండగా అందులో శాంతారామ్ రెండో భార్య, ఒకప్పటి నటి అయిన జయశ్రీ గద్కర్ పాత్రలో తమన్నా కనిపించనున్నారు. వింటేజ్ వైబ్ ను తీసుకొచ్చిన మిల్కీ బ్యూటీ రీసెంట్ గా మేకర్స్ ఆ సినిమా నుంచి తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా, అందులో తమన్నా వింటేజ్ సెటప్ లో చీర కట్టులో ఎంతో అందంగా మెరిశారు. ఇంకా చెప్పాలంటే తమన్నా ఆ పోస్టర్ లో ఒక వింటేజ్ నటి యొక్క వైబ్ ను తీసుకొచ్చారు. కెరీర్లో ఇప్పటివరకు ఎక్కువగా గ్లామరస్ రోల్స్ చేసిన తమన్నా రీసెంట్ గా ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ వచ్చి, ఇప్పుడు సడెన్ గా ఓ బయోపిక్ లో కీలక పాత్ర కు ఎంపికవడం విశేషమనే చెప్పాలి. మరి రెగ్యులర్ గా తమన్నాను గ్లామరస్ లుక్స్ లో చూడటం అలవాటు చేసుకున్న ఆడియన్స్ ను తమన్నా ఈ సినిమాతో ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. అయితే నటిగా తమన్నా ఇప్పటివరకు ఎప్పుడూ ఫెయిలైంది లేదు. తన వద్దకు వచ్చిన పాత్రకు 100% న్యాయం చేసే తమన్నా మరి ఈ బయోపిక్ తో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. అభిజీత్ శిరీష్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.




# భాగ్యం ఇదేం మాస్ రాంపేజ్ బాబోయ్..!




టాలీవుడ్ లో కాస్త టాలెంట్ ఉన్న హీరోయిన్ వస్తే చాలు ఆమెకు వరుస అవకాశాలు ఇస్తూ ఎంకరేజ్ చేస్తారు. అయితే ఇది అందరికీ జరుగుతుందా అంటే అలా కాదు. కొందరికి అది కూడా లక్ ఉన్న వారికి మాత్రమే అలా జరుగుతుంది. ప్రస్తుతం అలాంటి లక్కీ గాళ్ గా క్రేజీ ఛాన్స్ అందుకుంటుంది భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహారాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. హరీష్ శంకర్ ఇంట్రడ్యూస్ చేసే హీరోయిన్స్ కి అదేంటో బాగా కలిసి వస్తుంది. ఈ క్రమంలో మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా భాగ్యానికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా, కాంతా సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ పడ్డా అమ్మడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇది చాలదు అన్నట్టుగా మరికొన్ని సినిమాలు వచ్చి యాడ్ అవుతున్నాయి. భాగ్య శ్రీ ఖాతాలో లేటెస్ట్ గా అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వచ్చి చేరిందని టాక్. శ్రీలీల చేయాల్సిన ఆ సినిమా కాస్త ఆమెకు డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ కాగా ఆ ఛాన్స్ భాగ్య శ్రీ కొట్టేసింది. ఆల్రెడీ సితార బ్యానర్ లో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ పనిలో పనిగా మరో ఆఫర్ అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమా అది కూడా ఫ్లాప్ అయిన కూడా భాగ్య శ్రీకి బంపర్ ఆఫర్లు.. చెప్పాలంటే ఒక దానికి మించి మరొక ఆఫర్ అన్నట్టుగా వస్తున్నాయి. అఖిల్ లెనిన్ ఛాన్స్ అయితే ఆమెకు నిజంగానే లక్కీ అనిపించేలా చేసింది. భాగ్య శ్రీ పర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. మిస్టర్ బచ్చన్ లో తన గ్లామర్ ట్రీట్ తో ఆడియన్స్ ని అలరించింది. అంతేకాదు ఆఫ్ స్క్రీన్ కూడా చాలా యాక్టివ్ గా కనిపించింది. అదే అమ్మడికి అవకాశాలు తెచ్చేలా చేస్తుంది. కింగ్ డం సినిమా నుంచి వచ్చిన సాంగ్ తో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది భాగ్య శ్రీ. చూస్తుంటే అమ్మడు టాలీవుడ్ లో కొన్నాళ్లు తన హవా కొనసాగించేలా ఉందనిపిస్తుంది. ఇక రిలీజ్ ల విషయానికి వస్తే భాగ్య శ్రీ నటించిన కింగ్ డమ్ నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఆంధ్రా కింగ్ తాలూకా కూడా త్వరలో రిలీజ్ అవబోతుంది. ఈ రెండు సినిమాలు హిట్లు పడితే మాత్రం భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# వారణాసి: కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే..



టాలీవుడ్ లో రాజమౌళితో సినిమా చేయాలని కోరుకోని హీరో ఉండరు. ఆయనతో సినిమా అంటే గ్లోబల్ ఇమేజ్ గ్యారెంటీ. కానీ ఆ క్రేజ్ వెనుక హీరోలు పడే కష్టం అంతా ఇంతా కాదు. అవుట్ పుట్ కోసం నటీనటులను పిండేస్తారని, పర్ఫెక్షన్ కోసం చుక్కలు చూపిస్తారని రాజమౌళికి ఇండస్ట్రీలో ఒక పేరుంది. గతంలో ప్రభాస్, ఎన్టీఆర్, చరణ్ వంటి హీరోలు కూడా జక్కన్న పెట్టే పని గురించి సరదాగా భయపడుతూనే చెప్పారు. ఇప్పుడు ఆ వంతు సూపర్ స్టార్ మహేష్ బాబుకి వచ్చింది. వారణాసి సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రస్తుతం వస్తున్న వార్తలు చూస్తుంటే మహేష్ బాబు వారణాసి సినిమా కోసం తన కెరీర్ లోనే ఎప్పుడూ పడనంత కష్టపడుతున్నట్లు అర్థమవుతోంది. దానికి కారణం సినిమాలో ఉన్న పాత్రలే. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా ఈ సినిమాలో మహేష్ బాబు ఏకంగా 5 విభిన్న అవతారాల్లో కనిపించబోతున్నారట. రాముడు, రుద్ర పాత్రలతో పాటు మరో మూడు గెటప్స్ కూడా ఉన్నాయని ఇన్ సైడ్ టాక్. అసలు ఇన్నేళ్ల కెరీర్ లో మహేష్ బాబు ఎప్పుడూ ద్విపాత్రాభినయం కూడా చేయలేదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా 5 పాత్రలు అంటే మాటలు కాదు. ఒక్కో పాత్రకు ఒక్కో బాడీ




లాంగ్వేజ్, వాయిస్ మాడ్యులేషన్ చూపించాలి. ఒక్క పాత్ర ఉంటేనే వంద టేకులు తీసుకునే రాజమౌళి, ఇప్పుడు 5 పాత్రలంటే మహేష్ ను ఇంకెంత కష్టపెడతారో అని ఫ్యాన్స్ సరదాగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఈ 5 గెటప్స్ కోసం మహేష్ ఫిజికల్ గా కూడా చాలా మారాల్సి వస్తోంది. ఇప్పటికే రుద్ర లుక్ కోసం జుట్టు పెంచి, కండలు పెంచి కొత్తగా తయారయ్యారు. రాముడి ఎపిసోడ్ షూటింగ్ కూడా పూర్తయ్యిందని అంటున్నారు. మిగిలిన పాత్రల కోసం ఇంకెన్ని మేకోవర్లు చేయాలో, ఇంకెంత కసరత్తు చేయాలో ఆ జక్కన్నకే తెలియాలి. మహేష్ బాబుకి ఇది నిజంగా ఒక బిగ్గెస్ట్ ఛాలెంజ్ అనే చెప్పాలి. అయితే ఆ మాత్రం కష్టం లేకపోతే కిక్ ఉండదు కదా. దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న గ్లోబల్ ప్రాజెక్ట్ ఇది. ప్రపంచం మొత్తం ఈ సినిమా వైపు చూస్తోంది. అందుకే రాజమౌళి ఎక్కడా రాజీ పడటం లేదు, మహేష్ కూడా దర్శకుడు చెప్పింది తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ఆ ఐదు గెటప్స్ లో వేరియేషన్స్ చూపించడానికి నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. ఏదేమైనా జక్కన్న చేతిలో పడ్డాక ఎంతటి స్టార్ హీరో అయినా కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే. ఆ పని రాక్షసుడు పెడుతున్న ఈ కష్టం రేపు స్క్రీన్ మీద అద్భుతంగా మారుతుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ 5 అవతారాల వెనుక ఉన్న అసలు మ్యాజిక్ ఏంటో తెలియాలంటే మాత్రం కొన్నాళ్లు ఆగాల్సిందే.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .